Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


లోపలి పేజీలో
రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:210 | శనివారం | సెప్టెంబరు 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.210 | Saturday | 06 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## పెట్టుబడుల సాధనకు సహకారం అందించండి

### ప్రధాని నరేంద్ర మోడీతో మంత్రి లోకేష్ మర్యాద పూర్వక భేటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ప్రధాని నరేంద్ర మోడీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాం, ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు మీ సహకారం, మార్గదర్శనం కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా మీ సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం, మీ నేతృత్వంలో వికసిత్ భారత్ - 2047లో భాగస్వాములం అవుతామని అన్నారు.

మిగతా 2లో






⌘మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలతో వివాదాలకు పరిష్కారం⌘విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం⌘ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ: -
ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నా రు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరె న్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్ట ర్నే టివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందు బాటులో ఉందని తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్థవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు.

గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.."విశాఖ పట్నం లో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయ వ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగ పరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు.

మిగతా 2లో

## అమరావతిలో కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన

### - ఉత్తమ డిజైన్ కోసం ఓటింగ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాజధాని అమరావతిలో కృష్ణా నదిపై కొత్త ఐకానిక్ వంతెన కోసం ప్రజల అభిప్రాయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికే సర్వం సిద్ధం చేసిన ప్రభుత్వం.. నాలుగు డిజైన్లు రూపొందించింది. ఈ నాలుగు డిజైన్లలో అత్యుత్తమ డిజైన్ ఎంపిక చేసే విషయంలో ప్రజాభిప్రాయానికి విలువ నివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు డిసైడ్ అయ్యారు. నాలుగు డిజైన్లను ఆన్ లైనులో ఉంచి ఓటింగు ద్వారా అత్యుత్తమ డిజైన్ ఎంపిక చేయాలని ప్రజలను ప్రభుత్వం కోరింది. రాజధాని అమరావతిని విజయవాడ-హైదరాబాద్ జాతీయరహదారితో అనుసంధానించే రోడ్డులో ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మించి, ఆ రోడ్డుకు పర్యాటక శోభ తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

మిగతా 2లో



## తురకపాలెంలో వరుస మరణాలపై మరింత లోతుగా పరిశోధన

⌘శని, ఆది వారాల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు జరిపించండి⌘సోమవారం కల్లా ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం కావాలి⌘కొత్త కేసులు నమోదు కాకూడదు ⌘- అందరిలో నమ్మకాన్ని పెంచండి⌘వైద్యారోగ్య శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జూలై, ఆగస్ట్ నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోవడానికి గల కారణాలపై మొదట దృష్టి పెట్టాలని... ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని... గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు.

మిగతా 2లో




## ఈ నెల 18 నుంచే ఏపీ అసెంబ్లీ సమావేశాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఈ నెల 18 నుంచే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ ను జారీ చేశారు. సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు మొదలవుతాయి. ఆ తర్వాత ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మొదటి రోజున అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ (BAC) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు కొనసాగాలి, ఏఏ అంశాలపై చర్చ జరగాలి అనే విషయాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, ఈసారి అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) హాజరుపై లేదా అనేదానిపై ఉత్కంఠ కొనసాగుతుంది.

## యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి



⌘రాష్ట్రంలో యూరియా నిల్వలు, సరఫరాలపై కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు
⌘అధికారిక లెక్కలు – గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో తేడా లేకుండా పర్యవేక్షణ చేయాలి
⌘క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలను కలెక్టర్లు త్వరగా పరిష్కరించాలని ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించారు. అధికారిక లెక్కలు – గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో ఎలాంటి తేడా లేకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల వివరాలను తక్షణం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు.

రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమ యానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికా రులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని,

మిగతా 2లో

## 'అన్యాయానికి' వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళతాం : కపిల్ సిబల్



న్యూఢిల్లీ : ఉమర్ ఖలీద్‌కు బెయిల్ నిరాకరించి ఢిల్లీ హైకోర్టు ఆర్టికల్ 21ని ఉల్లంఘించిందని, "అన్యాయానికి" వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పేర్కొన్నారు. ఈ అంశంపై శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తమకు రాజకీయంగా హాని జరుగుతుందని రాజకీయ పార్టీలు ఇటువంటి అంశాలను లేవనెత్తకపోవడంతో దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఖలీద్ న్యాయవాది సుమారు ఏడు వాయిదాలు కోరారని మాజీ సిజెఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలపై సిబల్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణ కోసం ఉన్నప్పుడు కేవలం రెండు వాయిదాలు మాత్రమే కోరినట్లు తెలిపారు. కోర్టు సంవత్సరాలుగా తీర్పు ఇవ్వకపోతే, న్యాయవాదులను నిందిస్తారా కోర్టు పరిస్థితి ఇది. బెయిల్ ఇవ్వకూడదనుకుంటే పిటిషన్‌ను తిరస్కరించండి. ఎందుకు 20-30 విచారణలు చేపట్టాలని మీడియాతో అన్నారు.ఉమర్ ఖలీద్ గత నాలుగు సంవత్సరాలు, 11 నెలలు, 15రోజులుగా కస్టడీలో ఉన్నారు. ఇప్పటికీ నిర్బంధంలోనే ఉన్నారు.2022 మరియు 2024లో దాఖలు చేసిన రెండు అప్పీళ్లను హైకోర్టులు తిరస్కరించాయి. స్పెషల్ లీవ్ పిటిషన్ 2023లో దాఖలు చేశారు కానీ 2024లో ఉపసంహరించబడింది అని ఆయన అన్నారు. హైకోర్టుకు వచ్చిన మొదటి అప్పీల్‌పై 180 రోజుల్లో 28 విచారణలు చేపట్టారని, 2024లో అప్పీల్ దాఖలు చేయబడిందని, దానిని తిరస్కరించడానికి 407 రోజులు పట్టిందని అన్నారు.

మిగతా 2లో

## చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు: జగన్

⌘ప్రజల ఆస్తులు దోచిపెడుతున్నారు.. చంద్రబాబుపై జగన్ ఫైర్ ⌘కమీషన్ల కోసమే కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపణ ⌘ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శ⌘నెట్‌వర్క్ ఆస్పత్రులకు వేల కోట్ల బకాయిలు పెట్టారని వ్యాఖ్య ⌘తాము అధికారంలోకి వస్తే ఈ నిర్ణయాలను రద్దు చేస్తామని ప్రకటన

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-
చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొడుతోందని, కమీషన్ల కోసం ప్రభుత్వ ఆస్తులను తమ వారికి కట్టబెడుతోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల్లా పంచుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం, అవినీతికి పరాకాష్ఠ అని జగన్ అభివర్ణించారు.

మిగతా 2లో



# సంపాదకీయం

## ట్రంప్ సుంకాల షాకులు.. అమెరికన్లకు వాతలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు ఎట్లుంది అంటేతాను కూర్చున్న చెట్టు కొమ్మను కోస్తూ.. తనకు మించిన తెలివైనోడు లేడని మురిసిపోయాడట వెనుకటికి ఒక మూర్ఖుడుకూ డా ఇప్పుడు ట్రంప్ తీరు అలానే ఉంది. ప్రపంచ దేశాలు తమ కంపెనీల మీద భారీ పన్నులు వేస్తున్నాయన్న మాటలు చెప్పి.. ఇష్టారాజ్యంగా సుంకాల షాకులు ఇస్తున్న సంగతి తెలిసిందే.పిచ్చోడి చేతిలో రాయి మాదిరి.. ఒక పద్దతి పాడు లేకుండా.. పక్కా వ్యూహం లేకుండా తన చిట్టి మనసుకు తోచినట్లుగా వ్యవహరి స్తున్న ఆయన తీరుతో ప్రపంచంలోని పలు దేశాలు హాహాకారాలు చేస్తున్న పరిస్థితి. ట్రంప్ ముందు వరకు ప్రపంచం ఎదుర్కొన్న పరిణామాలకు భిన్నంగా ఆయన అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో తెలిసిందే.గడిచిన రెండు.. మూడు నెలలుగా కొన్ని దేశాల మీద కత్తి కట్టి వారిపై సుంకాల షాకులు ఇస్తూ.. దాని కారణంగా అమెరికన్ల బతుకుల్ని.. అమెరికా దేశాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళుతున్న ట్లుగా ఆయన చెబుతున్న మాటలు అన్ని ఇన్ని కావు. నిజంగానే.. ఆయన చెబుతున్నట్లు పలు దేశాల మీద విధిస్తున్న సుంకాల కారణంగా ఆయా దేశాల నుంచి పెద్ద ఎత్తున ఆదాయం ట్రంప్ ఖజానాకు చేరుతుందని చెప్పే వాదనలో నిజం ఎంత? అన్నది ప్రశ్న. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక్క ఆగస్టు నెలలోనే ప్రపం చంలోని పలు దేశాల మీద విధించిన సుంకాల షాకుల కారణంగా అమెరికా ఖజానాకు చేరిన సంపద 31 బిలియన్ డాలర్లుగా చెబుతున్నారు. భారత రూపాయిల్లో చెప్పాలంటే ఇది రూ.2.73 లక్షల కోట్లు. నెలలో ఇంత భారీ ఆదా యం రావటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. ఈ ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు) ఇప్పటివ రకు 158 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నట్లు చెబుతున్నారు.గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే తాజా ఆదాయం రెండున్నర రెట్లు ఎక్కువని చెప్పాలి. వివిధ దేశాల మీద సుంకాలు విధించిన తర్వాత అమెరికా ఆదాయం క్రమంగా పెరుగుతున్నట్లుగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ లో 17.4 బిలియన్ డాలర్ల ఆదాయం రాగా.. మేలో అది కాస్తా 23.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. జూన్ లో 28 బిలియన్ డాలర్లు అయితే.. జులై నాటికి 29 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. ఇక.. ఆగస్టు లో రికార్డు స్థాయిలో 31 బిలియన్ డాలర్లుగా వైట్ హౌస్ వెల్లడించింది. ఇక్కడో ఆసక్తికర అంశా న్ని ప్రస్తావిం చాలి. గత ఏడాదిలో వచ్చిన ఆదాయం మొత్తం.. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెల్లోనే అగ్రరాజ్యం గడించింది. భారీ స్థాయిలో విధించిన సుంకాల్ని ట్రంప్ సమర్థించటం ద్వారా అమెరికా ఖజానాకు భారీ ఆదాయాన్ని సమకూర్చి పెట్టినట్లుగా ఆయన చెప్పుకుంటున్నారు. తాజాగా వచ్చిన ఆదాయం బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు అయ్యే ఖర్చును భర్తీ చేస్తుందని ట్రంప్ వర్గీయులు వ్యాఖ్యాని స్తున్నారు. ఇక్కడో మరో వాదన బలంగా వినిపిస్తోంది. అదేమంటే.. వివిధ దేశాల మీద విధించిన సుంకాలకు సంబంధించిన అసలు షాకులు ఆయా దేశాల మీద కంటే కూడా అమెరికన్ల మీదనే ఎక్కువగా ఉందంటున్నారు. అదెలానంటే.. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల మీద విధిస్తున్న సుంకాల మొత్తం అమెరికా లోని ప్రజల మీద నేరుగా ప్రభావాన్ని చూపుతుందంటున్నారు. విదేశాల మీద వచ్చే వస్తువుల మీద విధించే ఎగుమతి సుంకం నేరుగా అమెరికా ఖజానాకు చేరుతుంది. అదేసమయంలో సుంకాల షాకుల కారణంగా అమెరికాకు వచ్చే విదేశీ వస్తువులు.. వస్తు సేవల ధరలు భారీగా పెరుగుతాయి. ఇక్కడో ఉదాహరణ చెబితే విషయం మరింత తేలిగ్గా అర్థమవుతుంది.చైనాలో తయారైన ఒక ఏసీ మీద 25 శాతం సుంకం విధిస్తే.. అదే ఏసీని అమెరికన్ కొన్నపక్షంలో.. ట్రంప్ సుంకాల కారణంగా ఏసీ ధర పెరిగి.. అంతిమంగా అమెరికన్ జేబుకు చిల్లుపెడుతుంది. ఆర్థిక వేత్తలు కూడా ఇదే విషయాన్ని చెబుతూ.. ట్రంప్ విధిస్తున్న సుంకాలు వివిధ దేశాలకు భారం సంగతి పక్కన పెడితే.. సొంత దేశస్తుల మీదా భారీ ఖర్చుకు కారణమవుతున్నట్లుగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సందర్భంగా చరిత్రను గుర్తు చేస్తున్నారు. 2018-19 మధ్య కాలంలో అమెరికా - చైనా మధ్య ట్రేడ్ వార్ జరిగిన విషయాన్ని ప్రస్తావి స్తున్నారు. అప్పట్లో ఈ రెండు దేశాల మధ్య మొదలైన ట్రేడ్ వార్ పుణ్యమా అని ఒక్క చైనా నుంచి దిగుమతులపై వసూలైన మొత్తం అప్పట్లో 23 బిలియన్ డాలర్లు. దీని కారణంగా దిగుమతుల ధరలు పెరిగి అమెరికన్ల మీద పడిన భారాన్ని ప్రస్తావిస్తూ.. ఒక అధ్యయనం ప్రకారం అప్పట్లో ఒక్కో అమెరికన్ కుటుంబం మీద కనిష్టంగా 400 డాలర్లు.. గరిష్ఠంగా 800 డాలర్ల భారం పడినట్లు చెబుతారు. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే ఏర్పడుతుందని చెబుతున్నారు. సుంకాల కారణంగా వస్తువుల ధరలు పడి.. వాటికి ఎక్కువ ధరలు చెల్లించాల్సింది అమెరికన్ ప్రజలేనని మర్చిపోకూడదు. దీంతో.. సుంకాల కారణంగా ఎగుమతులు చేసిన దేశాల మీదే కాదు అమెరికా ప్రజల మీద కూడా ప్రభావాన్ని చూపుతుంది. సుంకాల కారణంగా ఇప్పటికే ప్యాక్డ్ ఫుడ్ మీద 0.5 శాతం నుంచి 2 శాతం మేర.. వస్త్రాల మీద 3 శాతం నుంచి 12 శాతం.. ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్ మీద ఒక శాతం నుంచి ఆరు శాతం వరకు.. హోం అప్లయన్స్ మీద 5 శాతం వరకు అదనపు భారం పడిన విషయాన్ని ప్రస్తావి స్తున్నారు. ట్రంప్ సుంకాల షాక్ సంగతేమో కానీ.. అమెరికా ప్రజలు భారీ మూల్యాన్ని చెల్లించక తప్పట్లేదు.

# అమరావతిలో కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన

మొదటిపేజీ తరువాయి

### 5.కి.మీ వంతెన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి

అమరావతికి మరింత అందం తీసుకువచ్చేలా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. రాజధాని నుంచి హైదరాబాద్ హైవే కు వెళ్లే మార్గంలో ఇప్పటికే ఒక బ్రిడ్జిని నిర్మించారు. వెస్ట్ బైపాస్ లో దాదాపు 3 కి.మీ. మేర నిర్మించిన వంతెన ఎంతో ఆకట్టుకుంటుంది. అయితే కొత్తగా అమరావతిలోని రాయ పూడి నుంచి ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5 కి.మీ. మేర మరో వంతెన నిర్మించాలని ప్రభుత్వం భావించింది. ఈ వంతెనను ఐకానిక్ గా నిర్మించాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా నాలుగు డిజైన్లు రెడీ చేయడం విశేషం. ఇందులో ఒకదాన్ని ప్రజల ఓటింగు ద్వారా ఎంపిక చేయాలని నిర్ణయించడం కూడా విశేషంగా చెబుతున్నారు.

### ఇంజనీరింగ్ అద్భుతం

ఈ కేబుల్ బ్రిడ్జి డిజైన్లు ఆధునిక ఇంజనీరింగ్ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా రాజధాని ప్రాంతానికే ప్రత్యేకంగా చెప్పే కూచిపూడి కళను మిళితం చేస్తూ డిజైన్ చేశారు.

ప్రజల ఓటింగుకు పెట్టిన నాలుగు డిజైన్లలో మడు కూచిపూడి నృత్య శైలిని ప్రతిబింబించడం విశేషం. మిగిలిన డిజైన్ రాజధాని అమరావతిని ప్రమోట్ చేసేలా 'A' ఆకారంలో ఉంటుంది. ఈ డిజైన్లు అన్నీ రాష్ట్రానికి, అమరావ తికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా ఉండటం విశేషం. నాలుగు డిజైన్లు అద్భుతంగా ఉండటంతో ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించి, తుది డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

### ఓట్ ఫర్ ఐకానిక్ బ్రిడ్జి

ఇక ఐకానిక్ వంతెన డిజైన్లు ఎంపిక చేయడం, ఆ డిజైన్లను వీక్షించడానికి ప్రజలు ముందుగా సీఆర్డీఏ వెబ్ సైట్ కు వెళ్లాల్సివుంటుంది. అక్కడ హోం పేజీలో 'ఓట్ ఫర్ అమరావతి ఐకానిక్ బ్రిడ్జి డిజైన్' స్క్రోల్ అవుతుంది. https://crda.ap.gov.inపై క్లిక్ చేసి పేరు, ఫోన్ నెంబరు నమోదు చేయాలి. అందుబాటులో ఉన్న నాలుగు డిజైన్లలో ఒక దాన్ని ఎంపిక చేయాల్సివుంటుంది. అనంతరం క్యాప్చా కోడ్ ఇచ్చి మీ ఓటు నమోదు చేయాల్సివుంటుంది.

### కూచిపూడి కళకు ప్రతిరూపం

ఇక నాలుగు డిజైన్లలో మొదటిది కూచిపూడి నృత్యంలో, హస్త ముద్రలా ఉంటుంది. ఇది రేడియేటింగ్ కేబుల్ బ్రిడ్జి. ఇంజనీ రింగ్ అద్భుతంగా కూచిపూడి కళను రంగరించి నిర్మించే ఐకానిక్ వంతెనగా దీన్ని చెబుతున్నారు.

ఇక ఆప్షన్ 2లో ఎరుపు, తెలుపు రంగుల్లో రెండు జంట పైలాన్లతో మన సంస్కృతికి, అదృష్ణానికి చిహ్నంగా. స్వస్తిక హస్త భంగిమలో కనిపిస్తుంది. దీన్ని కూచిపూడి డాన్స్ బ్రిడ్జిగా వ్యాఖ్యానిస్తున్నారు. అదేవిధంగా మూడో ఆప్షన్ గా అమరావతి లోగో A ఆకారంలో, అభయ ముద్రలో శాంతికి చిహ్నంగా రూపొందించారు. ఆప్షన్ 4 కింద కూచిపూడి నృత్యంలోని కపోత ముద్రలో, చేతులు ఎత్తి అభివాదం చేస్తున్నట్లుండే ఐకానిక్ వంతెన డిజైన్ చేశారు.

# ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం

మొదటిపేజీ తరువాయి

కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి.

ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి." అని అన్నారు.విశాఖలో ఏడీఆర్ ఎకో సిస్టం ఏర్పాటుకు సిద్ధంవిశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. <

దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారా నికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపోందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతి కతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దృష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవసరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్కర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## 'అన్యాయానికి' వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళతాం

మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో హింస జరగవచ్చని సూచించేలా ఉమర్ ఖలీద్ ప్రసంగించారని, ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయడం, హత్య చేయడం, లేదా దేశ ప్రాదేశిక సమగ్రతపై దాడి చేయడం గురించి కాదని అన్నారు. ఆయనకు వ్యతిరేకంగా ప్రత్యక్ష ఆధారాలు లేవని అన్నారు. గతంలో యుఎపిఎ కింద అరెస్టయిన నిందితులకు బెయిల్ మంజూరు చేసిన పలు కేసులను ఉదహరించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై చర్యలు తీసుకోలేదని, ఇది మన న్యాయవ్యవస్థ మరియు ప్రభుత్వ పరిస్థితని అన్నారు.ఇటీవల ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖలీద్, షార్జిల్ ఇమామ్ సహా పదిమందికి ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించిన సంగతి తెలిసిందే. 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగిన మత ఘర్షణల వెనుక కుట్రలో వీరి పాత్ర ఉందంటూ నిరంకుశ యుఎపిఎ కింద వీరందరినీ ఐదేళ్లుగా నిర్బంధంలో ఉంచారు.

## తురకపాలెంలో వరుస మరణాలపై మరింత లోతుగా పరిశోధన

మొదటిపేజీ తరువాయి

అక్కడ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు. కేంద్ర వైద్య బృందాల సాయం తీసుకోండి: సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించండి...అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోండి... పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకా శం ఉంది.

అప్రమత్తంగా వ్యవహరించండి. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించండి. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించండి. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలి. కొత్త కేసులు ఏమాత్రం నమోదుకాకూడదు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలి... స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలి. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి.' అని సీఎం సూచించారు. 72 గంటల్లో రిపోర్టులు:మరోవైపు తురకపాలెంలో ప్రస్తుతం ఉన్న కేసులను పరిశీలిస్తే 'మెలియోయిడోసిస్' లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని... 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని... అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నా యని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామ న్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు. మెలియోయిడోసిస్: మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుంది. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు... వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు... రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్లు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు

## చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు: జగన్

మొదటిపేజీ తరువాయి

కమీషన్ల కోసమే ప్రైవేటీకరణ

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వెనుక భారీ కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. "ప్రజల ఆస్తులను దోచుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెడుతున్నట్టుంది. కమీషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు" అని చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధిపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని జగన్ విమర్శించారు. "1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉంటే, పద్మావతి కాలేజీతో కలిపి 12 ఉన్నాయి.

మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ అయినా కట్టారా? మేం ఐదేళ్లలో 17 కొత్త కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో 5 ఇప్పటికే పనిచేస్తున్నాయి. మీరు బాధ్యతగా పూర్తి చేసి ఉంటే ఈ ఏడాదికి మిగిలిన కాలేజీల్లో కూడా తరగతులు మొదలయ్యేవి కదా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు 2,360 నుంచి 4,910కి పెరిగాయని, తమ హయాంలోనే సుమారు 800 కొత్త సీట్లు అందుబాటులోకి వచ్చాయని జగన్ గుర్తుచేశారు.

"తమ పిల్లలను డాక్టర్లను చేయాలని తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని ఉక్రెయిన్, రష్యా వంటి దేశాలకు పంపిస్తున్నారు. అలాంటిది, మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తున్న వైద్య విద్యను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడం వల్ల ఆ ప్రాంతాల్లో భూముల విలువ అమాంతం పెరిగిందని, ఆ భూములు, భవనాలను కొట్టేయడానికే ప్రైవేటీకరణ ప్లాన్ వేశారని జగన్ ఆరోపించారు. "పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ సీట్లు ఇస్తే, వద్దంటూ లేఖ రాసినప్పుడే మీ కుట్ర బయటపడింది. పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందకుండా అడ్డుకుంటున్నారు" అని విమర్శించారు.

ప్రతి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమతుల్యంగా ఉండాలన్న కనీస అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "గత 15 నెలల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ.4,500 కోట్లకు గాను కేవలం రూ.600 కోట్లు చెల్లించి, దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టారు. దీనివల్ల పేదలకు వైద్యం అందకుండా పోయింది" అని అన్నారు. రూ.1000 దాటిన ప్రతీ వైద్యానికి వర్తించేలా, 3,257 ప్రొసీజర్లకు ఉచిత వైద్యం అందించే పథకాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

శస్త్రచికిత్స చేయించుకున్న పేదలకు విశ్రాంతి సమయంలో నెలకు రూ.5 వేలు అందించే 'ఆరోగ్య ఆసరా' పథకాన్ని కూడా ప్రభుత్వం సమాధి చేసిందని జగన్ విమర్శించారు. ఈ పథకానికి 15 నెలల్లో చెల్లించాల్సిన రూ.600 కోట్లను పూర్తిగా ఎగ్గొట్టారని ఆయన తెలిపారు. తమ హయాంలో 95 శాతం కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చామని, ఇప్పుడు కొత్తగా ఇన్సూరెన్స్ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఆరోగ్యశ్రీని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం మరో పెద్ద మోసం అని జగన్ అభిప్రాయపడ్డారు.

"ప్రభుత్వం రూ.3,600 కోట్లు ఖర్చు చేయడానికే వెనుకాడుతుంటే, ప్రైవేటు కంపెనీలకు రూ.5,000 కోట్ల ప్రీమియం కడుతుందా? ఇది నమ్మశక్యమేనా? కోవిడ్ లాంటి విపత్తులు వచ్చినప్పుడు ప్రైవేటు కంపెనీలు చేతులెత్తేస్తే ప్రజల పరిస్థితి ఏంటి? ప్రీమియంల పేరుతో మీవారి కంపెనీలకు దోచిపెట్టడానికే ఈ నిర్ణయం" అని జగన్ ఆరోపించారు.ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణ యాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని జగన్ హెచ్చ రించారు. "మేం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను రద్దు చేస్తాం. మెడికల్ కాలేజీలను తిరిగి ప్రభుత్వపరం చేసి పేదలకు అందుబాటులోకి తెస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

## పెట్టుబడుల సాధనకు సహకారం అందించండి

మొదటిపేజీ తరువాయి

జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీజీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న ప్రధానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను మంత్రి లోకేష్ వివరించారు. ప్రధాని మోడీ స్పందిస్తూ... రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేష్ బహుకరించారు.

# ప్రజాభూమి



## ఆర్ సి పురం ఎస్ఐగా భక్తవత్సలం బాధ్యతలు



ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం భక్తవత్సలం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని ఎస్సై తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం భక్తవత్సలం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి లోని సంబేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు తీసుకున్న ఎస్సై కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యక్రమాలు, జూదం, మద్యం, గంజాయి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం శాంతి భద్రతల విషయంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శిరీష దేవి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

వరదలు సంభవించి జలదిగ్బంధంలో చిక్కుకున్న వరద ముంపు గ్రామాలను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శుక్రవారం పర్యటించారు. ముందుగా ఆమె జలదిగ్బంధంలో ఉన్న వడ్డీగూడెం గ్రామానికి ప్రమాదమైన కల్వర్టు మీద వరదను ట్రాక్టర్ పై దాటుకుంటూ వెళ్లి వడ్డీగూడెం నిర్వాసిత ప్రజలను ఆమె పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అయిన తర్వాత మొట్టమొదటిగా అసెంబ్లీలో రంపచోడవరం నుండి పోలవరం గురించి ప్రస్తావించాను పోలవరం ప్యాకేజీ 800 కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగింది తమకు విధితమే. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శబరి గోదావరి వరదలు సంభవించినప్పుడు తక్షణ సహాయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి 3000 రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. వరదలు వచ్చి నెల రోజులు గడుస్తున్న వరద బియ్యం ఇవ్వలేదని తెలపగా, వెంటనే స్పందించి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ కార్డు లేని కుటుంబానికి రెండు మూడు రోజుల్లో 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసే బాధ్యత తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారనీ, పోలవరం ప్యాకేజీ ప్రక్రియ వాల్యూషన్ రానివారికి ప్యాకేజీ అందే విధంగా చర్యలు తీసుకుంటాం పోలవరం ముంపుకు గురి అవుతున్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టించే వరకు సొంత బాధ్యతగా తీసుకొని సీఎం దృష్టికి తీసుకువెళ్లి మీకు రావలసిన ఉపాధి అందే విధంగా చేస్తామని గ్రామస్తులకు ఆమె తెలియజేశారు. వరదలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని చేపలు వేటకు నదిపై ప్రయాణాలు చేయకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాణ ధన నష్టం లేకుండా ఉండాలని తెలియజేశారు. అనంతరం ఆమె శబరి బ్రిడ్జి వద్ద నుంచి లాంచీ మీద రామవరం గ్రామ సమీపం వరకు వెళ్లి అక్కడి నుంచి నాటు పడవపై రామవరం గ్రామానికి అక్కడ నుంచి పడవ పైన ప్రతిపాక, చింతరేవుపల్లి గ్రామాలకు వెళ్లి నిర్వాసిత ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై సరస్వతి, ఎంపీడీవో ఇమ్మాన్యుయేల్, వెలుగు ఏపీఎంఓ స్వామి, ఎటపాక సిఐ కన్నప్ప రాజు, వి ఆర్ పురం ఎస్సై సంతోష్ కుమార్, జడ్పీటీసీ రంగారెడ్డి, బొర్రా నరేష్, బొర్రా నరసింహారావు, బీరకా సూర్య ప్రకాష్ రావు, పాయం రామారావు, గొంది చంద్రయ్య, సూరి, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డి, సవరణ రాజు, మామిడి రాజు,కడుపు రాజు, సత్యనారాయణ,జనసేన అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, ప్రమీల రాణి, అంజన్ రావు,సాయిరాం, వేణు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం తదితరులు పాల్గొన్నారు.



## గడువులోగా పనులు పూర్తిచేయాలి

### నగరంలో కలెక్టర్ పి ప్రశాంతి వివిధ పనుల పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ ఏ సి) పి. ప్రశాంతి శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం నగరంలోని పద్మావతి నగర్, హుకుంపేట ప్రాంతాలను సందర్శించారు. ముందుగా పద్మావతి నగర్ పార్కును పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఉన్న స్విమ్మింగ్ పూల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పూల్ వద్ద డుస్ అండ్ డోన్స్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే నేషనల్ హైవే వైపున లైటింగ్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.తదుపరి హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న 50.6 ఎం.ఎల్.డి సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ పనులను డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %–% "పట్టణంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిని సమయానికి పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం. అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో మరింత వేగంగా పనులు ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.ఈపర్యటనలో ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, డిఈ లోవరాజు తో పాటు ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తోటవీధి గణేష్ నగర్ లో వరసిద్ధి వినాయకుని ఆలయం వద్ద మహా అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడులో హైస్కూల్ రోడ్డు తోట వీధిలో గల గణేష్ నగర్లో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెలకొల్పిన ఆలయం వద్ద సుమారు 4 వేల మంది భక్తులకు కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.లక్ష్మీ గణపతి హెూమం,సహస్ర గరిక పత్రి పూజ మొదలగు కార్యక్రమాలు ప్రముఖ అర్చకులు,కమిటీ సభ్యుడైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ గత 21వ సంవత్సరాలగా వరసిద్ధి వినాయకుని చల్లని ఆశీస్సులతో తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తున్నామని,స్వామివారిని నెలకొల్పిన దగ్గర నుండి ఆయన కృపా కటాక్షాలతో అందరం సుభిక్షంగా ఉన్నామన్నారు. మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ మహా అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి అన్నప్రసాదం స్వీకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.7వ తేదీ ఆదివారం నాడు కన్నుల పండుగగా స్వామివారి నిమజ్జన కార్యక్రమం చేయునున్న ట్లు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇంటిబోయిన నాగు,కటారి తాతాజీ,జొన్నపల్లి శ్రీను,తేజోమూర్తుల కుమార్,మాదామని గణేష్, ఇంటిబోయిన దుర్గాప్రసాద్,కర్రి శివాజీ,తెడ్లపు ప్రసాద్,సింగంపల్లి అనిల్,యర్రా అప్పారావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు

## ధృడ సంకల్పం ఉంటే ఐఎఎస్ సాధన కష్టసాధ్యం కాదు

### జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

జీవిత లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన, వాటిని సాధించ డానికి ధృడ సంకల్పం ఉంటే ఐఎఎస్ వంటివి సాధించడం పెద్ద కష్టం కాదని విశాఖ మహా నగర పాలక సంస్థ జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు రాజస్థాన్‌లోని మారుమూల గ్రామం నుంచి ఎదిగిన తాను బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగం మొదలు కొని 8 ప్రభుత్వ ఉద్యోగాలలో పని చేస్తూ ఏవిధమైన శిక్షణ లేకుండా సివిల్స్‌లో విజయం సాధించి ఐఎఎస్‌కు ఎంపికైన తీరును ఆయన వివరించారు జీవితంలో పోటీ అనేది లక్ష్యాలు సాధించడానికి ముందు ఆ తరువాత కూడా ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు సామాజిక మాధ్యమాలను (సోషల్ మీడియా)వ్యక్తిగత ప్రగతికి ఉపయోగించు కోవాలని విలువైన సమయం వృధా చేయకూడదని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమా ధానం ఇచ్చారు. కార్య క్రమానికి గీతం ప్రో%–% వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు అధ్యక్షత వహించారు ముఖ్యఅతిధి జివిఎమ్‌సి కమిషనర్ కేతన్ గార్గ్‌ను సన్మానించారు కార్యక్రమం లో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్,సీనియర్ ప్రొఫెసర్‌లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సింహాచలంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శుల పర్యటన



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని సెప్టెంబర్ 5, 2025న ఇద్దరు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు దర్శించుకున్నారు. భారత ప్రభుత్వం, న్యాయ మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం కార్యదర్శి డాక్టర్ అంజు రతి రాణా, మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి దీప్తి గౌర్ ముఖర్జీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఇద్దరు ప్రముఖులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, మరియు పి.ఆర్.ఓ. నాయుడు స్వాగతం పలికారు. ముందుగా, వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించి, సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.స్వామివారి దర్శనానికి ముందు, అతిథులు ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం, స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. దర్శనానంతరం, ఆలయ అధికారులు డాక్టర్ అంజు రతి రాణా మరియు శ్రీమతి దీప్తి గౌర్ ముఖర్జీలను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం వారికి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## పూర్ణ మార్కెట్ ఆలయానికి రూ.50,000ల ఏ.సి వితరణ

### అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన వాసుపల్లి



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

దక్షిణ నియోజకవర్గంలో 35వ వార్డు ప్రజల కొంగుబంగారం దుర్గాలమ్మ ఆలయాని కి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమారుడు వాసుపల్లి సాకేత్ రూ.50వేల విలువగల ఏసీ వితరణ చేశారు. దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులకు రెండు టన్నుల సామర్థ్యం కలిగిన సాంసంగ్ ఎయిర్ కండిషన్ ను భక్తుల సౌకర్యార్థం కుమారుడు సాకేత్ చేతుల మీదగా బహుకరించారు. వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దుర్గాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి మీదా ఉండాలని కోరుకుంటూ పూజలు చేశామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసానని వాసుపల్లి అన్నారు. ఆ చల్లని తల్లి ఆశీస్సులు దక్షిణ నియోజకవర్గ ప్రజలను ఉండి కాపాడాలని వాసుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్స్ సీజ్ చేసిన టాస్కోఫోర్స్ పోలీసులు



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

విశాఖపట్నం గాజువాక స్టేషన్ పరిధిలో అక్రమంగా డిఫెన్స్ మద్యం సీసాలు రవాణా చేస్తున్న ఒకరిని ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. మరొకరిపైన కేసు నమోదు చేసారు. గాజువాకలోని మల్కాపురం లో అక్రమంగా డిఫెన్స్ మద్యం సరఫరా అవుతుంది అని సమాచారం రావడంతో... ఎక్సైజ్ స్టార్ స్పోర్ట్స్ అధికారులు మల్కాపురం వద్ద 35 డిఫెన్స్ మద్యం సీసాలతో వస్తున్న పేకెటి సాయి వర ప్రసాద్ ని పట్టుకున్నారు. వర ప్రసాద్ కి సదరు మద్యం ఎక్కడి నుంచి వస్తుందని అరా తీయగా మల్కాపురం కు చెందిన గిన్ని అప్పారావు నుంచి మద్యం సీసాలు కొనుగోలు చేస్తుంటానని తెలిపాడు. గిన్ని అప్పారావు పైన కేసు నమోదు చేసి తదుపరి విచారణ కోసం ఎక్సైజ్ స్టార్ స్పోర్ట్స్ గాజువాక స్టేషన్ కు కేసు అప్పగించారు. 35 మద్యం బాటిల్స్, , 1మొబైల్ ఫోన్ సీస్ చేసారు. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తామని విశాఖపట్నం ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ ఆర్ ప్రసాద్ తెలిపారు. దాడుల్లో పాల్గొన్న సీఐ రవి కిరణ్, ఎస్సై ముసల నాయుడు, సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

## ఉపాధ్యాయులు కొత్త బోధన పద్ధతులను అవలంబించాలి

ప్రజా భూమి,తిరుపతి,

గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

శుక్రవారం ఉదయం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ వేడుకలకు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగరి నియోజకవర్గం శాసనసభ్యులు భాను ప్రకాష్, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదా శివం, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, జిల్లా విద్యా శాఖ అధికారి కె వి న్ కుమార్, అడిషనల్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష గౌరీ శంకర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర, దేశ ప్రగతిలోనూ ఉపాధ్యాయుల యొక్క సహకారం ఎంతో



ఉందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని కూడా ఉపాధ్యాయులు వృత్తిపరంగా కాకుండా విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ ఉన్నప్పుడు వారి మధ్య బంధం కూడా పెరుగుతుందని, వారి సమస్యలను చెప్పుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులందరూ చాలా కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులందరికి రోల్ మోడల్ గా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఒక తత్వవేత్త ఉపాధ్యాయ వృత్తికి, రాష్ట్ర పతిగా దేశానికి వన్నె తెచ్చిన నాయకుడన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని తెలిపారు.నగరి శాసనసభ్యులు మాట్లాడుతూ.. సమాజాన్ని జాగృతి చేయడంలో ఉపాధ్యాయులే కీలకం-భావి తరాలకు దిశ, దశా నిర్దేశించే వారు ఉపాధ్యాయులే అని తెలిపారు. అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎం.ఎల్.ఏ తో కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సయ్యద్ సాదిక్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గ జన.సైనికులు కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శెట్టి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు పేరూరి రమేష్ షేక్ కాశింవలి( సోను), బి కొండల్ ప్రజాపతి షేక్ తాజ్ హుస్సేన్, డి కాశిం. నిశనం పాపయ్య, దుమ్మని చందు, నరాల నాగార్జున, కంచర్ల రామాంజనేయులు గౌడ్, కూడాల సురేష్, మరియు జనసైనికులు షేక్ బాదుల్లా,షేక్ షుకూర్, కాశింవలి, బాషా, కరీం, బాబావలి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కార్యకర్త ను ఘనంగా సన్మానించిన మహిళలు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండల పరిధిలోని గజ్జలకొండ సెక్టార్ . ఐ సి డి ప్రాజెక్టు 519 రాయవరం గ్రామం నందు గల అంగన్వాడి కార్యకర్త కె.విజయ కుమారి ని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం న కొంతమంది తల్లులు దృశ్యాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త కె.విజయ కుమారి చేసిన సేవలకు గుర్తుగా ఈ సన్మానం చేయడం జరిగిందని తెలిపారు అంగన్వాడి టీచర్.విజయ.కుమారి.మాట్లాడుతూ. గురువు అనేది కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదని జీవితానికి మార్గం చూపే వెలుగు ధైర్యం నింపే ప్రేరణ అని ఈరోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని ఆమె సందర్భంగా అన్నారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో .పాల్గొన్న తల్లులు దేవండ్ల అనిత బత్తుల రాజేశ్వరి దేవుండ్ల మల్లేశ్వరి ఎస్ భారతి తదితరులు పాల్గొన్నారు

## చంద్రశేఖర గుప్తా జయంతి పురస్కరించుకొని పేపర్ బాయ్ ని సన్మానించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కలవకుంట్ల చంద్ర చంద్రశేఖర గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా వాసవి విజన్ క్లబ్ మార్కాపురం వారు ఆధ్వర్యంలో 4 వ రోజు మార్కాపురం పట్టణంలోని పుల్లయ్య సత్రం నందు పేపర్ బాయ్ పువ్వాడ రవికుమార్ ను దుష్యాల్వాతో సన్మానించి మిఠాయిలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ క్లబ్ సెక్రటరీ మోటు పోతుల కిషోర్ కుమార్ నారాయణ వెంకటేశ్వర్లు మానవతా సెక్రెటరీ అన్న రాము పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఈద్ మీలాదుల్ నాబి పండుగ పురస్కరించుకొని.నిరుపేద కుటుంబానికి సరుకులు బట్టలు పంపిణీ

### బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ప్రాంతంలోని ఒక నిరుపేద కుటుంబానికి బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా తన ఉదార గుణంతో నిత్యావసర సరుకులు, వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగ పర్వదినాన పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో నేడు ఒక పేద కుటుంబానికి నా వంతు సహాయంగా నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పక్షవాతంతో బాధపడుతూ ఏ పని చేసుకోలేక కుటుంబ పోషణ గడవక ఇబ్బంది పడుతున్న మరో కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించానని ఆమె తెలిపారు. ఇంటి యజమాని గుండె జబ్బుతో బాధపడుతూ మానసిక స్థితి బాగా లేని కూతురుతో ఆ తల్లి పడుతున్న ఇబ్బందులను చూసి ఆ కుటుంబానికి చేయూతను అందించడం నాకెంతో ఆనందంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాభూమి



# గురువులను మార్గదర్శకంగా తీసుకోవాలి: పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గురువులను మార్గదర్శకంగా తీసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.జీలుగుమిల్లి మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజా పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మొదటగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎం.ఈ.వోలు శ్రీనివాస్, బుచ్చియ్య, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు, పద్దం వెంకటకృష్ణ, జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు, కోలా మధు, పిన్నమనేని సతీష్, చామన శేఖర్, కొట్టె శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేదికపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



చక్రదేవరపల్లిలో గురువారం సర్పంచ్ సత్యనారాయణ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని సర్పంచ్ అన్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను ప్రజలకు అందచేయడం జరుగుతుందన్నారు ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## లక్కవరం వైసీపీ గ్రామ అధ్యక్షుడి నియామకం

ప్రజా భూమి జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడిగా చెల్లా దుర్గారెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు వైఎస్సార్సీపీలో కష్టపడిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని దుర్గారెడ్డి పేర్కొన్నారు పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని అన్నారు రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతం చేయడమే తన లక్ష్యమని తనకి ఈ పదవి రావటానికి వైసిపి నాయకులు కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు

## రావి ఆకుపై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రం

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మోతే లక్కీ రావి ఆకుపై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాన్ని రూపొందించింది పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు ప్రోత్సాహంతో ఈ కళను నేర్చుకున్నట్లు లక్కీ తెలిపారు ఉపాధ్యాయులకు కానుకగా ఈ చిత్రాన్ని అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఏదో ఒక కలలో నైపుణ్యం పొందాలని ప్రతి ఒక్క విద్యార్థుల ఉన్న కళ్ళను ప్రోత్సహించడానికి ఉపాధ్యాయులు ఎప్పుడు ముందుంటారని విద్యార్థిని మోతే లక్కీ ఇంకా ఎన్నో చిత్రాలు గీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.

## జంగారెడ్డిగూడెం వైస్ ప్రెసిడెంట్ నియామకం

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంనికి చెందిన నిమ్మ గురునాథ్ రెడ్డిని మండల వైస్ ప్రెసిడెంట్గా నియమిస్తూ వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు నూతన వైస్ ప్రెసిడెంట్ జగన్ కు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపు లభిస్తుందని అలాగే రాబోయే ఎలక్షన్ లో పార్టీ అధికారంలోకి రావటానికి తను కష్టపడి పని చేస్తాను అని తనకి ఇచ్చిన ఈ బాధ్యతను తనకు రావటానికి కృషి జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ సెక్రటరీగా డా.బాలచందర్ సాదే

పెనుగొండ ప్రజాభూమి ప్రతినిధి :



నిరంతర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తూ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ యస్ ఓ గుర్తింపును మొట్టమొదటిగా పొందిన ప్రపంచ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ కార్యదర్శిగా ప్రముఖ కవి రచయిత గాయకుడు విద్యావేత్త సామాజిక సేవకుడు పలు అంతర్జాతీయ అవార్డుల గ్రహీత డాక్టర్ బాలచందర్ సాదే ను నియమించినట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ సి ఇ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుంచి నియామక పత్రం అందినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరులకు తెలిపారు నాలుగు దశాబ్దాలుగా పలు ప్రక్రియల్లో రచనలు చేస్తూ సాహితీవేత్తగా ప్రఖ్యాతినొందిన బాలచందర్ ను శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ సెక్రటరి పదవి వరించడం పట్ల యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె రామచంద్రరాజు ఐటీ ఇన్స్ట్రక్టర్ చెల్లుబోయిన భరత్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ యస్ అవిన్ చంద్ విశ్రాంత అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మత్తే జయజీవితరాజు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## ప్రజానాట్యమండలి కళాకారుడు మడివి రాజు మృతి

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ప్రజానాట్యమండలి కళాకారుడు మడివి రాజు మృతి చెందడం ప్రజానాట్యమండలికి ప్రజా సంస్కృతికోద్యమానికి తీరని లోటని ప్రజానాట్యమండలి జల్లా పి మంగరాజు తెలిపారు. బుట్టాయగూడెం మండలం జైన వారిగూడెంలో గురువారం సాయంత్రం జరిగిన వినాయక చవితి ఉత్సవ ఊరేగింపులో పాల్గొన్న మడివి రాజు ఒక్కసారిగా కుప్పకూలడంతో హాస్పిటల్ కి తరలించారని చెప్పారు. ఆయనను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని ప్రకటించారని అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారుడిగా ఆయన సుమారు 35 ఏళ్ల పాటు పనిచేశారని, అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పార్టీ కార్యక్రమాల్లోనూ కీలకపాత్ర పోషించారని తెలిపారు. నక్సలైట్ ఉద్యమంలో ఆయన ప్రస్థానం ప్రారంభమైందని అనంతరం 1995 నుండి సిపిఎం రాజకీయాల వైపు ఆకర్షితుడై క్రమంగా ప్రజానాట్యమండలికి చేరువయ్యారుని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ జైనవారిగూడెం గ్రామంలో జరిగిన ప్రతి భూ పోరాటంలోనూ మడివి రాజు పాత్ర కీలకంగా ఉన్నదని తెలిపారు.ఆయన మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు తెల్లం వంశీ, జి పవన్, తెల్లం అమర్, జీ వసంత, కారం రాము, రామ్ శ్రీనివాసరావు, శివ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పోలోజు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు తామ ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మందిరాలు వద్ద అన్నసంతర్పణ- కోలాహలంగా పాల్గొన్న భక్తులు

### భూదేవిపేటలో 36 వేలు పలికిన వినాయక లడ్డు





ప్రజాభూమి, వేలేరుపాడు

గత నెల 27వ తేదీన కొలువుతీరిన గణనాధుల మందిరాల్లో తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకున్న గణనాథుని సన్నిధి ప్రాంగణాల్లో గురు, శుక్రవారాల్లో భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ విధంగా జగన్నాధపురం ఎర్రబోరు శివకాశి పురం భూదేవిపేట గ్రామాలలోని కొలువుతీరిన మందిరాల్లో, ఆయా ఆలయ కమిటీలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాల్లో భక్తజనులు విరివిగా పాల్గొని పునీతులయ్యారు.భూదేవిపేట గ్రామంలో గణపతి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన లడ్డు వేలంపాట పాటాపోటిగా సాగింది. అదే గ్రామానికి చెందిన శెట్టిపల్లి మల్లికార్జున్, శెట్టిపల్లి రాము కుటుంబ సభ్యులు 36వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం వినాయకుడికి సమర్పించిన లడ్డూను వేలంపాట నిర్వహించడం అన్నిచోట్ల ఆనవాయితీగా కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే నవరాత్రులు పూర్తయిన సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భూదేవి పేట గ్రామంలో 22 ఏళ్లుగా గణపతి నవరాత్రి మహోత్సవ కార్యక్రమములు దాతల సహకారంతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని కమిటీ సభ్యులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇదేవిధంగా అన్ని మందిరాల్లో ఆయా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేయటంలో భక్త కమిటీ సభ్యుల కృషి ప్రశంసనీయంగా పేర్కొన్నారు.

## వరల్డ్ ట్రాన్స్ ప్లాంట్ గేమ్స్ - 2025 లో భారత్ కు వెండి పతకం సాధించిన అటవీ శాఖ అధికారి నాగ వాసు నాయుడు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



వరల్డ్ ట్రాన్స్ ప్లాంట్ గేమ్స్ – 2025 లో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎస్ నాగ వాసు నాయుడు భారతదేశానికి ఖ్యాతి తీసుకువచ్చేలా వెండి పతకం సాధించారని కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ కె.వలి తెలిపారు. కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జర్నీ దేశంలో జరిగిన వరల్డ్ ట్రాన్స్ ప్లాంట్ గేమ్స్ లో తమ రేంజ్ కి చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్. నాగ వాసు నాయుడు ఫైవ్ కిలోమీటర్స్ రేంజ్ రేస్ వాక్ విభాగంలో వెండి పతకం సాధించడం అభినందనీయం అన్నారు. రేంజ్ కార్యాలయం తరపున వాసు నాయుడును ఘనంగా సన్మానించినట్లు చెప్పారు. ఎఫ్ ఎస్ ఓ నాగవాసు నాయుడు మాట్లాడుతూ వరల్డ్ ట్రాన్స్ ప్లాంట్ గేమ్స్ లో పాల్గొనడం, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి వెండి పతకం సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జారం ప్రభాకర్, ఎఫ్ ఎస్ ఓ లు బి.దినేష్, ఎం.డి. కరీం, బి. పోశారావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో"ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం"

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులంతా కలిసి "ఉపాధ్యాయ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ వృత్తి నుండి తొలి ఉపరాష్ట్రపతిగా మరియు రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలకు చేరుకొని మన దేశానికి ఎనలేని సేవలు చేశారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు . ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయకృష్ణ , అధ్యాపకేతర సిబ్బంది కుమార్ రాజా తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ కలిసిన కోట జనసైనికులు

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట జనసేన పార్టీ సభ్యులు చింతలపూడి నూతన చైర్మన్ చీరాల దుర్గ పార్వతి ని కామవరపుకోట జనసైనికులు బొబ్బిలి వీరబాబు ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు చింతలపూడి నూతన ఏఎంసి చైర్మన్గా నియమితులైన చీరాల దుర్గ పార్వతి ని కామవరపుకోట జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"మీ కొత్త పదవికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను నిజాయితీగా నిర్వహించాలి" అని సూచించారు.చైర్మన్ చీరాల దుర్గ పార్వతి మాట్లాడుతూ,"నన్ను నమ్మి ఈ బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వం, నాయకులు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు. ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను" అని తెలిపారు.

## ప్రవక్త చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రస్తుత మానవాళి నడుచుకోవాల్సిన విధివిధానాలు, కలిగిఉండాల్సిన విశిష్టతలు, గుణగణాలను మహమ్మద్ ప్రవక్త ఆచరణీయాత్మకంగా వివరించారనీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. ప్రవక్త చూపిన సన్మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలనీ ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లెం వారి 1500వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏలూరులో జష్నే ఈద్ మిలాదున్నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రజా – ఏ – ముస్తఫా వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ సెంటర్ నుండి చేపట్టిన భారీ బైక్ర్యాలీని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రవక్త బోధించిన విధంగా మానవులంతా శాంతియుతంగా, ప్రేమతో, సోదరభావంతో మెలగాలనీ సూచించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారథి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, 45వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా, అంజుమాన్ ప్రెసిడెంట్ ఎండీ ఆరిఫ్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఎస్ కె జావిద్, అబ్దుల్ రజాక్ కమిటి గౌరవాధ్యక్షులు మిర్జా జహీర్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ యాసీన్ షరీఫ్ పాల్గొన్నారు.

## ఈ మాస్టర్ ని చూసి ప్రతి ఒక్కరు ఇన్స్పిరేషన్ అవ్వాలి గ్రేట్ మాస్టారు నేడు టీచర్స్ డే



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

కంటి చూపు కోల్పోయిన తన ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా టీచర్ ఉద్యోగం సాధించి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురానికి గ్రామంలో జన్మించిన మల్లాబత్తుల పోతురాజు మాస్టారు బ్రెయిలీ లిపి ద్వారా ఆయన 2001లో డీఎస్సీలో ఉద్యోగం సాధించి పలు ప్రాంతాల్లో టీచర్గా పని చేశారు 2012లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు శ్రీనివాసపురం ప్రభుత్వ పాఠశాలలో ఆయన టీచర్గా పనిచేస్తున్నారు ఈ మాస్టర్ ని చూసిన పలువురు ఉపాధ్యాయులు ఈ మాస్టర్ కి ఇంకెన్నో ఉత్తమ అవార్డులు రావాలని ఆయన ఇంకా ఎంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు ఈ మాస్టారు అని చూసి నేర్చుకోవాలని కంటిచూపు కోల్పోయిన మనోధైర్యంతో ముందుకు సాగి ఇలా ఈరోజు అందరి హృదయాల్లో నిలిచి ఎంతో మంది విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తున్నారని అన్నారు ఈయనను చూసిన పలు రాజకీయ విశ్వేశకులు యువత అన్ని సక్రమంగా ఉండి కూడా చెడు మార్గంలో నడుస్తున్నారని ఈయన చూసి నేర్చుకోవాలని అంటున్నారు

## విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేది ఉపాధ్యాయులే



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేది ఉపాధ్యాయులేనని ఏపీ ప్రైవేట్ స్కూల్ అన్ ఎయిడెడ్ స్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శర్మ అన్నారు. ఏలూరు నగరంలోని డీసీఎంఎస్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం నాడు Appusma ఆధ్వర్యంలో గురుపూజోత్సవం విజయవంతంగా జరిగింది. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే 85 మంది కి ఉపాధ్యాయులుగా సన్మానించామని తెలిపారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి చంటి, ఏపీఎస్ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పలువురు ప్రముఖులు కార్యక్రమానికి విచ్చేసి ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలిపారు. ఏలూరు జోన్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించుకుంటామని తెలిపారు. విద్యార్థులను ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట ఉపాధ్యాయులు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపటి కోసం ఉపాధ్యాయులదే కీలకపాత్ర

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది

.పెదపాడు మండలం పెదపాడు గ్రామంలో ఆధునికరించిన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే గురుపూజ దినోత్సవం సందర్భంగా పెదపాడు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించరు. గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా పెదపాడు మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులు ఆరుగురికి దెందులూరు శాసనసభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం కృషిచేసే భావిభారత పౌరులను తయారు చేసే వ్యవస్థలో ఉపాధ్యాయులే కీలకపాత్రని, వారి సేవలు అమోఘమని తెలియజేశారు. శిథిలావస్థలో ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని దాతల సహకారంతో సుమారు 7 లక్షల.50వేల రూపాయలతో నవీకరణ గావించిన మండల విద్యాశాఖ అధికారి సబ్బితి నరసింహమూర్తి ని అభినందించటం జరిగింది.. మరియు సన్మాన గ్రహితులను ఎంఈఓ ఆఫీసుకు ఆర్థిక సహకారం అందించిన దాతలకు సైతం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, ఎమ్మార్వో కృష్ణజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు మరడాని రవి, జంగం రవీంద్ర , దాతలు తరఫున సబ్బితి నారాయడు, వీరమాచినేని విజయకుమార్ సహా పలువురు కూటమి నాయకులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

శనివారం , 6 సెప్టెంబర్, 2025


# హైదరాబాద్‌లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం పర్యటన



ప్రజా భూమి అమలాపురం జిల్లా బ్యూరో

కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (కెసిఎం) ను మరింత బలోపేతం చేయడం, వలస కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం గురువారం డిఆర్ఓ కె. మాధవి నేతృత్వంలో కెసిఎం బృందం హైదరాబాద్‌లోని రీజినల్ పాస్పోర్ట్ ఆఫీస్ (ఆర్ పి ఓ) మరియు ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ (పి ఓ ఈ) కార్యాలయాలను మర్యాదపూర్వకంగా సందర్శించింది.ముందుగా రీజినల్ పాస్పోర్ట్ ఆఫీసర్ జె. స్నేహజ ని కలిసిన బృందం, పాస్‌పోర్ట్‌కు సంబంధించిన పలు సందేహాలను వివరణాత్మకంగా తెలుసుకుంది. ఆఫీస్ పరిధిలో పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియ, ఎదురయ్యే సమస్యలు, దరఖాస్తుదారులకు సులభతరమైన మార్గాలు వంటి అంశాలపై ఎలవర్తి రాహుల్, సెక్షన్ ఆఫీసర్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తదుపరి బృందం ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ ఆనంద్ దేవులపల్లి ని కలిసింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యకలాపాలను ఆయనకు వివరించారు. వీసా దుర్వినియోగం, అనధికారిక ఏజెంట్ల వల్ల వలస కార్మికులు ఎదుర్కొనే సమస్యలు, వారి డేటా సేకరణ, విదేశాల్లో మరణించిన వారి బీమా క్లెయిమ్‌లు, పాస్‌పోర్ట్ లేని వారి పార్థివదేహాల రవాణా విధానాలు, అలాగే అధీకృత రిక్రూటింగ్ ఏజెంట్ల రిజిస్ట్రేషన్ అర్హతలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి.అసిస్టెంట్ పి ఓ ఈ రవి కూడా వలస విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి కెసిఎం బృంద సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ పర్యటనలో కెసిఎం సమన్వయకర్త జి. రమేష్, కె. సత్తిబాబు, ఎస్.బి. సఫియా, దుర్గ అమ్మాజీ పాల్గొన్నారు. కెసిఎం బృందం ఈ పర్యటన ద్వారా వలస కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త మార్గాలను కనుగొనడమే కాకుండా, చట్టబద్ధ మార్గాల్లో వలసలు సజావుగా సాగేందుకు అవసరమైన అవగాహనను పెంపొందించుకోవడం ఉద్దేశంగా ఉందని డిఆర్ఓ మాధవి పేర్కొన్నారు.

## ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా బదిరెడ్డి గోవిందబాబు శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ లో ముస్లిం సోదరులకు పరమ పవిత్ర మైన మహ్మద్ ప్రవక్త జన్మ దినం. మిలాద్ – వున్ – నబి పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు చేస్తున్న దివ్య ర్యాలి లో .వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి. బది రెడ్డి.గోవింద్ స్వగృహం లో వారికి సాధార స్వాగతం పలికి శీతల పానీయాలు ఫలహారం యేర్పాటు చేసారు.హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి అని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని బదిరెడ్డి గోవింద్ బాబు ఆకాక్షించారు. ఈ కార్య క్రమంలో వైయస్ఆర్. సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అక్షరఆంధ్ర ఉల్లాస్ పై వాలంటరీ కి శిక్షణ తరగతులు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం మండలం నందు మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాంధ్ర ఉల్లాస్ పై వాలంటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో నిరక్షరాస్యలైన వారిని అక్షరాస్యులుగా చేయుటకు ఏ విధముగా చేయాలి అన్న విషయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ద్వారా వాలంటరీలకు శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశాలు వారు నిరక్షరాశులకు ఏ విధంగా వారు పాఠాలు చెప్పాలి అన్నదానిపై శిక్షణ ఇవ్వడం జరిగినది. మరియు మండలంలో ఉపాధి హామీ ద్వారా 6120 నిరక్షరాశలను అక్షరాస్యులుగా చేయుట లక్ష్యంగా నిర్ణయించడం జరిగినది ఈ శిక్షణ కార్యక్రమంలో అక్షరాంధ్ర డిప్యూటీ డైరెక్టర్ పోసయ్య నాయుడు మరియు శిక్షణ ఇచ్చే సిబ్బంది మరియు ఏపీవో ఎన్ఆర్ఈజీఎస్ ఏవిబి నాయుడు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనుట జరిగినది.

## 15వ వార్డులోపైల సత్యవతి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో మున్సిపల్ పరిధిలో 15వ వార్డులో మోహన్ నగర్ లో శుక్రవారం పైలు సత్యవతి అనారోగ్యంతో బాధపడుతూ కాలుకు ఆపరేషన్ చేయించుకోవడంతో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కి 15వ వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు బాధిత్రాలైన కుమారుడు శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కి విషయం చెప్పడంతో సీఎం రిలీఫ్ ఫండ్ పెట్టుకోండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేద కుటుంబాలు పెద్ద కొడుకా ఉన్నారు మీకు ఏ కష్టం వచ్చినా చూసుకుంటారని వర్మ అన్నారు.

ఆపరేషన్ కి సంబంధించి బిల్లులు ఉంటే కనుక రాజుగారి కోటలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆఫీసులో హాస్పిటల్ కి సంబంధించి బిల్లులు ఆఫీసులో ఆన్లైన్ చేసుకుంటే సీఎం రిలీఫ్ ఫండ్ తప్పకుండా వస్తుందని వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అల్లవరపు నగేష్ కోళ్ల బంగారు బాబు టౌన్ ప్రెసిడెంట్ బొజ్జ సతీష్ సెక్రటరీ కొరకు శ్రీను నాలం స్వామి చింతపల్లి రాజు గొర్లి సతిబాబు వాసంశెట్టి శ్రీను శ్రీనివాస్ ఎల్ కృష్ణ మోహన్ నగర్ యూత్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మురళీకృష్ణ రాజు తండ్రి రామరాజు పై అక్రమ కేసు నమోదు విషయంలో పెరుగుతున్న ఆదరణ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ముదునూరి మురళీ కృష్ణం రాజు తండ్రి 86 ఏళ్ల వయసున్న ముదునూరి రామరాజు పై రాజకీయ కుట్రల నేపథ్యంలో అన్యాయంగా అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ పరిణామంపై వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైసిపీ ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, ప్రత్తిపాడు మండల జడ్పీటీసీ వైసిపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి బెహరా రాజరాజేశ్వరి ఎంపీటీసీలు అమరాది కాశీ జువ్వల సునీత బాబులు మండల వైసిపీ ప్రధాన కార్యదర్శి ఇసుకపాటి సత్తిబాబు ప్రత్తిపాడు ఉపసర్పంచ్ మదినే నూకరాజు గ్రామ వైసిపీ నాయకులు ఉమ్మిడి అప్పన్న కట్టమూరి కొండబాబు దిడ్డి ఏసుబాబు పెదపాటి సుజాత బొట్టా అనంతలక్ష్మి బెహరా హరిబాబు మేడబోయిన బాలరాజు మదినే దుర్గ గారు, మర్రి చంద్ర మోహన్ తదితరులు కలిసి, ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.కష్ట కాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి మురళీ రాజు కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎల్ వర్మ కి ఇద్దరు గన్ మెన్ లు కేటాయించిన ప్రభుత్వం

ప్రజా ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కి కూటమి ప్రభుత్వంలో వర్మకి ఇద్దరు గన్ మేనల్లు కేటాయించడం చేయడం జరిగింది. ఆయనకి త్వరలో క్యాబినెట్ పదవి ఇస్తారని నియోజకవర్గంలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ ఘనమేలలను ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం నాడు రాజుగారి కోటలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఇద్దరు గన్ మెన్ లు వర్మను కలిసి తమ బాధ్యతలను సేకరించారు.పిఠాపురం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పై గతంలో దాడులు జరగడంతో కూటమి ప్రభుత్వంలో విభేదాలు సృష్టించే విధంగా వైసీపీ నాయకులు చేసిన అరాచకాలను కూటమి ప్రభుత్వంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మపై దాడి చేసే ప్రయత్నాలు జరగడంతో అది కూటమి ప్రభుత్వమే లో ఉన్న నాయకులు గొడవలు సృష్టిస్తున్నారని కూటమి ప్రభుత్వంపై బురద జల్లి అలజడి సృష్టించినారని. ఇంటిలిజెంట్ సమాచారం ప్రకారం పిఠాపురం నియోజకవర్గం లో జరుగుతున్న అల్లర్లు దాడులు పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్మకి ఇద్దరు గన్ మేల కేటాయించడం జరిగిందని అన్నారు.

## అభయాంజనేయ స్వామి గోపురం నిర్మాణం కొరకు రూ.50వేలు విరాళం అందజేసినజనసేన మహిళా నేత బార్లపూడి క్రాంతి



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్ల పూడి గ్రామంలో నిర్మిస్తున్న అభయ ఆంజనేయ స్వామి గోపురం నిర్మాణం నిమిత్తం తన వంతు సహాయంగా 50 వేల రూపాయలను విరాళముగా జనసేన వీర మహిళ బార్లపూడి క్రాంతి శుక్రవారం ఆలయ కమిటీకి అందజేశారు.సగర సంగం మాజీ అధ్యక్షులు ఏపూరి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆమెకు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.చిన్నశంకర్లపూడి గ్రామ పెద్దల సహకారంతో 15 లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న గోపురానికి 50 వేల రూపాయలు తన వంతు ఆర్థిక సాయం చేయడం సంతోషంగా ఉందని బార్ల పూడి క్రాంతి ఈ సందర్భంగా తెలిపారుప్రత్తిపాడు నియోజకవర్గ బీసీ ఐక్య సంఘర్షణ సమితి మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాసరావు మాట్లాడారు. సగర సంఘం ఆహ్వానం మేరకు చిన్నశంకర్లపూడి గ్రామానికి విచ్చేసిన బార్లపూడి క్రాంతికి గోపురం పనుల నిర్మాణం కొరకు గ్రామ పెద్దలు ఆమె దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన బార్లపూడి క్రాంతికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెనుబోయిన నాగేశ్వరరావు ఏపూరి రాంబాబు తంగెళ్ల వెంకటరమణ సూర్యుడి సురేష్ ముత్యాల సత్తిబాబు చనిబోయిన శివ బుజ్జి బోధనపు రాంబాబుజనసేన పార్టీ నాయకులు ఆకేటి సుధాకర్ పిడుగు భద్రం సూర్యుడి వెంకట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల ద్వారానే గ్రామ అభివృద్ధి

### శాశ్వత శాసన సభ్యుడిగా పవన్ కళ్యాణ్ :ఎంపీ

యు.కొత్తపల్లి( ప్రజా భూమి )



గ్రామ కమిటీల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు.గత రెండు రోజుల నుంచి యు కొత్తపల్లి మండలంలో గ్రామ కమిటీలు వేసేందుకు మండలంలో ఉన్న. జనసేన పార్టీ సంబంధించి అందరితో వారి యొక్క అభిప్రాయాలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం శుక్రవారం నికి రెండు రోజు కొత్తపల్లి సురక్ష ప్యాలస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.పూర్వం నుంచి సేవలందించిన జనసైనికులను సమావేశం ఏర్పాటు చేసి,కూటమి ప్రభుత్వం కలుపుకుంటూ కమిటీలు వేసేందుకు తమ పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం,పిఠాపురం ఎమ్మెల్యే. కొణిదల పవన్ కళ్యాణ్ కమిటీలు వేమనట్లు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ తెలియజేశారు.అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గానికి శాశ్వత శాసనసభ్యుడుగా తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అని తెలిపారు . మొదట నుండి పార్టీకి పనిచేసిన గ్రామ నాయకులు పేర్లను అధిష్టానానికి పంపడం జరుగుతుందని తదనంతరం పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలో ఐదుగురు పేర్లు ప్రకటించిన గ్రామల అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి,. మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు. జనసేన పార్టీని నియోజవర్గ సీనియర్ నాయకులు జ్యోతులు శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు కొత్తూరు గ్రామంలో సోలార్ పై అవగాహన సదస్సు

ప్రజా భూమి శంఖవరం



ఇంటి పై కప్పుపై సౌరఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు,పర్యావరణానికి మేలు జరుగుతుందని రైతు రాజ్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వట్టి కోళ్ల శ్రీనివాస నాయుడు శుక్రవారం అన్నారు.సౌర విద్యుత్తు పై శనివారం యుజె పురం,కొత్తూరు గ్రామంలో గల వట్టి కోళ్ల వెంకటరావు ప్రాంగణంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.ఈ సదస్సుకు హైదరాబాదుకు చెందిన యునైట్ సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిచంద్ర వర్మ హాజరవుతారని తెలిపారు.సౌర విద్యుత్ వల్ల ప్రజలకు నగదు ఆదా అవుతుంది అని,ఇది అందరికీ ఉపయోగపడే పథకం అని,దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమేనని శ్రీనివాస నాయుడు తెలిపారు.సూర్య ఘర్ సోలార్ స్కీం పథకానికి దరఖాస్తు చేసుకునేవారు తమ కరెంట్ బిల్లు,ఆధార్ కార్డ్, బ్యాంకు అకౌంట్, చిన్న సైజు ఫోటో,పాన్ కార్డు గాని తీసుకుని సదస్సుకు రావాలని కోరారు.

## నారాయణమూర్తికి ఉత్తమ డ్రాయింగ్ టీచర్ అవార్డు



ప్రజా భూమి అమలాపురం జిల్లా బ్యూరో

ఉపాధ్యాయ దినోత్సవం ప ు ర స్క రి ం చ ు కొ ని కాట్రేనికోన మండలం దొంతికుర్రు పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న విప్పర్తి నారాయణమూర్తి జిల్లా ఉత్తమ డ్రాయింగ్ టీచర్ అవార్డును కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవార్డు, ప్రశంసాపత్రం ,సన్మానంను కలెక్టర్ మహేష్ కుమార్, డీఈవో షేక్ సలీం భాష చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు తనదైన శైలిలో చిత్రలేఖన పై అవగాహన కల్పిస్తూ ఎందరో జాతీయ నాయకులు మహానుభావులు , ప్రకృతి సంభందిత చిత్రాలు గీయడంలో విద్యార్థులకు నేర్పించారు. అనేక చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ అవార్డు అందుకోవడం పై కాట్రేనికోన ఎంఈఓ లు మోహనకృష్ణ ,వెంకటరమణ హెచ్ఎం ఎం.బిబి ఉపాధ్యాయ సిబ్బంది, దొంతికుర్రు గ్రామస్తులు నారాయణమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు.

## విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన గురుపూజోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర్ పంచాయతీ పరిధిలోని పెన్షనర్స్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉడత రామచంద్రరావు అధ్యక్షతన శుక్రవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు ఉదయగిరి సోమరాజు మాజీ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ మాజీ కార్యదర్శి పి జోగురాజులను ప్రస్తుత సంఘం కార్యదర్శి ఏబీవీ ప్రసాద్ దుస్సాల్వాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులను సన్మానించారు భారతమాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశ ప్రజలకు ఆనాటి విద్యార్థులకు చేసిన సేవలను పలువురు వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసంత ప్రసాదరావు తిరుపతిరావు సిహెచ్ సత్య గాంధీ అస్మాండ్ జాన్ విల్సన్ బాబు మజ్జి తాతారావు విశ్రాంతి ఉద్యోగులు ఉపాధ్యాయులు లైన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం

### సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుచరనీయం.



ప్రజాభూమి,రామచంద్రపురం.

సమ సమాజ నిర్మాణ స్థాపన ఉపాధ్యాయులతోనే సాధ్యమని, వారి కృషితోనే మెరుగైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఆ కోవలో ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలోని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాజానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. దేశ చరిత్రలో సర్వేపల్లి చిరస్మరణీయుడుగా నిలిచి పోయారని కొనియాడారు. ఉపాధ్యాయునిగా ఆయన దేశానికి చేసిన సేవలు అమూల్యమని కీర్తించారు. సర్వేపల్లి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ కే పి పి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్ మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయుల పట్ల కొంచం చులకన భావంతో చూసే సందర్భాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని అన్నారు. టీచర్లపై ఉన్న గౌరవం, మక్కువతో ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించడం పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మెరుగైన విద్యా బోధనకు, మెరుగైన సమాజం కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. టీచర్స్ పట్ల, విద్యా వ్యవస్థ పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం చూపిస్తున్న ఆసక్తి, సహకారం, తోడ్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంఈఓ లు తాడి వీర రాఘవరెడ్డి, ఏ నాగరాజు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం , 6 సెప్టెంబర్, 2025

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ప్రశంసలు

### - కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది : అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు అందరికీ సెల్యూట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. స్థానిక నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఉన్న డ్రామా హాల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం-2025ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమాన్ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా.. జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించగా, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కలెక్టర్ ను కానీ, ప్రజా ప్రతినిధులను, అధికారులను తదితర గొప్ప గొప్ప వారిని తీర్చిదిద్దే గొప్ప దేవుళ్ళు ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 85 మందికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం సంతోషకరమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రోత్సహించే దిశలో అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మంచి నాణ్యతగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తోందని, అలాగే సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పుస్తకాలు, షూ, నోట్ పుస్తకాలు, బ్యాగ్ తదితరాలు కలిగిన వాటిని పాఠశాల ప్రారంభ దశలోనే అందించా మని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికి వర్తించేలా విద్యను ప్రోత్సహిస్తూ 15 వేల రూపాయలను అందించామని గుర్తు చేశారు. అనంతపురం నియోజకవర్గంలో 5 స్కూల్స్ అప్గ్రేడ్ చేశారని, ఇందుకు కలెక్టర్, డిఈఓకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటలు దాటుతున్న మాటలు.....!!!-క్షేత్రస్థాయిలో కానరాని ఎరువులు

### -అవసరంలో సగమే సరఫరా
### -డివిజన్ లో 3 కేంద్రాల్లోనే నిల్వ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కూటమి ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఎరువులు మాత్రం కనిపించడం లేదు. హిందూపురం డివిజన్ లో ఐదు మండలాల్లో 28.714 హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంటే అందులో కేవలం 10200 హెక్టార్ల భూమిలో మాత్రం రైతన్నలు వివిధ పంటలను వేశారు. ఆ పంటలకు సుమారు 2000 టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటివరకు ప్రభుత్వం సగం సైతం సరఫరా చేయలేకపోయింది. దీంతో రైతన్నలు తాము వేసిన పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక అయోమయంలో పడ్డారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో యూరియాకు ఈ క్రాప్ లింక్ చేసి ప్రతి రైతుకు అవసరం మేరకు యూరియాను అందిస్తామని అంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు ఒక బస్తా యూరియా దక్కడమే కష్టంగా మారింది. స్థానిక వ్యవసాయ అధికారులు 2000 టన్నుల అవసరముందని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తే అందులో కేవలం 950 టన్నుల యూరియా మాత్రమే ఇప్పటివరకు హిందూపురం డివిజన్ కు సరఫరా అయింది. మిగిలిన యూరియా ఏమయిందో ఎవరికి అర్థం కావడం లేదు. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేసిన యూరియా పక్కదారి పట్టిందా అన్న అనుమానాలు సైతం రైతుల్లో వ్యక్తం అవుతోంది. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఐదు మండలాలకు కలిపి అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం 200 టన్నుల యూరియా అవసరం కాగా 950 టన్నులు ఎరువులు వచ్చాయి. వచ్చిన యూరియాను రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా 56 రైతు సేవ కేంద్రాలు ఉంటే ఇందులో కేవలం హిందూపురం రూరల్ మండలం చౌలూరు, కగ్గల్లు, చలివెందల రైతు సేవా కేంద్రాల్లో మాత్రం యూరియా అందుబాటులో ఉంది. మిగిలిన 53 రైతు సేవ కేంద్రాల్లో యూరియా లేదు. ముఖ్యంగా ప్రభుత్వ పంపిణీ కేంద్రాలకు యూరియా వచ్చేనాటికి వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులెవరు వాటి కొనుగోలు పై దృష్టి సారించలేదు. రైతు సేవ కేంద్రాలతో పాటు ప్రభుత్వ సహకార సంఘాలలో చాలాచోట్ల ఈ పాస్ యంత్రాలు లేవు. దీంతో రైతుల పేర్లు ఆధార్ నెంబర్లు రాసుకొని ఎరువులను అందించారు. గ్రామాల్లో పలుకుబడి ఉన్న నాయకులు చెప్పినట్లు గానే సిబ్బంది ఎరువులు పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. దీంతో సామాన్య రైతులకు ఒక బస్తా యూరియా అందడం కూడా గగనం అయింది.

**ప్రైవేట్ దుకాణాల్లో నిల్వలపై తనిఖీలేవి....**

హిందూపురం డివిజన్ వ్యాప్తంగా హిందూపురం పట్టణంలో 2, లేపాక్షిలో 2, గోరంట్లలో 3 ఎరువుల దుకాణాలు ఉన్నాయి. యూరియాకు విపరీతమైన డిమాండ్ నెలకొనడంతో ఇది అదునుగా వ్యాపారులు సాధారణ ధరపై రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.ప్రవేట్ దుకాణాల్లో విలువలు అమ్మకాలపై బిజినెస్ బృందాలు ఏర్పాటు చేశామని అధికారులు చెప్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ప్రవేట్ దుకాణాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తే అసలు డొంక కదిలే అవకాశాలు ఉన్నాయి.

**అవసరం మేరకు నివేదికలు -కృష్ణయ్య వ్యవసాయ శాఖ ఏడి**



హిందూపురం డివిజన్ వ్యాప్తంగా నివేదికలను సిద్ధం చేసి ఎంత అవసరం ఉందని నివేదికలను ఉన్నతాధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. డివిజన్ వ్యాప్తంగా 28,714 హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంది. ఇందులో 10.200 హెక్టార్ల లలో రైతన్నలు మొక్కజొన్న, వరి, వేరుశనగ, కంది తదితర పంటలను వేశారు. ఈ పంటల కోసం 2000 టన్నుల యూరియా, 900 టన్నులు డిఏపి, 4 టన్నులు ఎంఓపి, 250 టన్నుల కాంప్లెక్స్ అవసరముందని వివరించాము. అయితే ప్రభుత్వం నుంచి తమ శాఖకు 950 టన్నుల యూరియా, 100 టన్నులు డిఏపి, 146 టన్నుల ఎంఓపి, 174 టన్నుల కాంప్లెక్స్ ఇప్పటివరకు సరఫరా అయింది. మిగిలినది సరఫరా కావాల్సి ఉంది. వచ్చిన వెంటనే రైతులకు అందిస్తామన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న లగినేని కృష్ణయ్య

ప్రజాభూమి ,పుట్లూరు



పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన లగినేని కృష్ణయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో జిల్లా ఉన్నతాధికారుల చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ప్రస్తుతం ఆయన తాడిమర్రి మండలంలోని కునుకుంట్ల గ్రామంలో ఉపాధ్యాయునీగా విధులు నిర్వహిస్తున్నారు ఎల్లుట్ల గ్రామస్తులు ఆయనకు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన లలినేని కృష్ణయ్య ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన స్ఫూర్తితో మా గ్రామంలో మరికొంతమంది ప్రయోజకులుగా మారి గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు తెలిపారు.

## కోమటికుంట్లలో చోరీ

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో దుకాణంలో దొంగతనం జరిగింది బాబు అనే వ్యక్తి దుకాణం నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రాత్రివేళ గుర్తు తెలియని వ్యక్తులు దుకాణంలో దూరి 100,500 నగదును దోచుకు వెళ్లారు గత నెలలో ఇదే గ్రామంలో మహిళ మెడ నుంచి గొలుసు దొంగతనం చేసిన ఘటన జరిగింది ఇదే కాకుండా పుట్లూరు మండల కేంద్రంలో రెండు చోట్ల చోరీ జరగడం విశేషం దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినది.

## డెంటల్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకురావాలి

### -వ్యక్తిగత కార్యదర్శికి విన్నవించిన రాజకీయ ఐక్యవేదిక నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇద్దరు డాక్టర్లు, ఒక టెక్నీషియన్ ఉన్నప్పటికీ జిల్లా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రియందు డెంటల్ ల్యాబ్ అందుబాటులో లేదని, అందుబాటులోకి తెచ్చి పేద ప్రజలకు వైద్యం అందేలా చూడాలని శుక్రవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి రాజకీయ పార్టీలు ఐక్యవేదిక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజకీయ వేదిక నాయకులు మాట్లాడుతూ, హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో గత 20 నెలలుగా డెంటల్ వైద్యం పేదలకు అందడం లేదన్నారు. 2019 డిసెంబర్ నెలలో ఎమ్మెల్యే బాలయ్య ఆధ్వర్యంలో అప్పటి ఆసుపత్రి కమిటీ చైర్మన్ జేఈ వెంకటస్వామి రూ.5 లక్షలు విలువచేసే డెంటల్ టెక్నీషియన్ ల్యాబ్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుండి 2023 డిసెంబర్ నాటికి దాదాపుగా 500 పైబడి పేద ప్రజలు కృత్రిమ పళ్ళు ని కట్టించుకొని వైద్యం పొందడం జరిగిందని, అయితే 2024 జనవరి నుండి నేటి వరకు దాదాపుగా 20 నెలలుగా ఏ ఒక్కరికి ఈ డెంటల్ ల్యాబ్ లో వైద్యం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇద్దరు డాక్టర్లు, ఒక టెక్నీషియన్, అవసరమైన ముడి పదార్థాలు అన్ని అందుబాటులో ఉన్నా పేదలకు వైద్యం అందరిని ద్రాక్ష పండుగా మారిందని వాపోయారు. నియోజకవర్గంలో పేద ప్రజలు ఆ ల్యాబ్ లో వైద్య సేవలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.పి.జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జై భారతభీమ్ రావు పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఆల్ ఇండియా బహుజన సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, తౌసిప్ పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డితో గుడ్డంపల్లి వేణు రెడ్డి మూలాఖత్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని శుక్రవారం రాజమహేంద్రవరం సబ్ జైలులో హిందూపురం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి ములాఖత్ అయ్యారు. ములాఖత్ ద్వారా మర్యాదపూర్వకంగా కలిసి అంశాలపై చర్చించారు. మాజీ స్పీకర్ సీతారామ్ తో కలిసి ఎంపీ ని కలిశారు. అనంతరం వేణు రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా మిథున్ రెడ్డిని అక్రమంగా, అన్యాయంగా అరెస్టు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను న్యాయ వ్యవస్థ ద్వారా న్యాయ పోరాటం చేసి విజయం సాధిస్తామని పేర్కొన్నారు. మిథున్ రెడ్డి త్వరలో కడిగిన ముత్యంలో జైలు నుండి బయటకు వస్తారని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో విలువైనది

### మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో విలువైనదని మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా వారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని దుర్గా నగర్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో టీచర్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులైన లక్ష్మీనారాయణ రెడ్డి నూర్జహాన్లను మానవతా సంస్థ వారు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి చల్లా చంద్రశేఖర్, మనోహర్ గుప్తా, హాస్టల్ వార్డెన్ లత తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని బాలాజీ సర్కిల్ నందు గణేష్ శోభాయాత్ర లో భాగంగా రాత్రి 12గంటల సమయంలో పటాసులు పేల్చడంలో శృతి తప్పి పలువురికి గాయాలకు గురయ్యారు. వెంటనే గాయపడ్డ బాధితులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్ వెంటనే క్షతగాత్రులను పరామర్శించి, 9 మందిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని, వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్ తో మాట్లాడారు. ఆయన వెంట కౌన్సిలర్ రాఘవేంద్ర, టీడీపీ నాయకులు చంద్ర మోహన్ యాదవ్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవకుల రక్తదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా హిందూ, ముస్లిం సామాజిక సేవకులు సంయుక్తంగా శుక్రవారం రక్తదానం నిర్వహించారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్, మానవతా రక్త దాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బాబూ బుడేన్ సమక్షంలో సామాజిక సేవకులు షావలీ సౌజన్యంతో కుల మతాలకు అతీతంగా రక్తదానంలో పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ (రక్తనిధి)లో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదానం అనంతరం సామాజిక సేవకులకు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పండుగలు, శుభ కార్యాలలో సమాజహిత కార్యక్రమాల ను ప్రోత్సహించాలన్నారు. హిందూ, ముస్లిం సోదరులు సంయుక్తంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ ఉన్న నబీ సందర్భంగా రక్తదానం చేసి నిర్వహించి మత సామరస్యం చాటడం హర్షించదగ్గ విషయమన్నారు. దేశం లోని ప్రతి మతాన్ని, సాంప్రదాయాన్ని, సంస్కృతిని, ఆచారాన్ని గౌరవించాలని సూచించారు. దేశాభివృద్ధి జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత ను మత సామరస్యం పరమత సహనం సోదర భావంతో ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాది, సామాజిక సేవకులు ఇందాద్, అబ్దుస్సలామ్, మాజీ కౌన్సిలర్ జహీర్, బాబా ఫక్రుద్దీన్, పల్వీందర్ సింగ్, భగవాన్ సింగ్, కవి శేఖర్, డాక్టర్ అంజాద్ నవాజ్ ఖాన్, డాక్టర్ మన్సూర్, డాక్టర్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.



## 7న ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హెూం కార్యాలయం నందు సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రోజున ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ధర్మవరం జోన్ సహకారంతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వివిధ కేడర్లలో విశేష సేవలు అందిస్తున్న 67 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేయనున్నట్లు ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్,యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వాహకులు స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు సమావేశం లో మాట్లాడుతూ, ఆత్మీయ ట్రస్ట్ , యుటిఎఫ్ ధర్మవరం జోన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు వెల్లంకి నాగినీడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం బోధనలో విశేషమైన సేవలు అందిస్తూ విద్యార్థుల భవితకు బాటలు వేస్తున్న 67 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.కాబట్టి ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్, యూటీఎఫ్నాయకులుఆంజనేయులు, హరికృష్ణ,వెంకట కిషోర్,అమర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ప్రవక్త నిర్దేశించిన మార్గంలో నడుద్దాం

### -మిలాదున్ నబీ వేడుకల్లో మౌలానాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహమ్మద్ ప్రవక్త నిర్దేశించిన మార్గంలో అందరూ నడిచి కులమతాలకు అతీతంగా అందరికి సహాయ సహకారాలు అందించాలని మౌలానాలు సూచించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో మిలాదున్ నబీ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. మేళాపురం జామియా మసీదు కమిటీ, ముక్కడిపేట గౌసియా మసీదు కమిటీ, రహమత్ పురం అహేలే సున్నతుల్ జమాత్ కమిటీల అధ్వర్యంలో ముస్లీంల పవిత్రమైన 57 మదీనాల నమూనాలతో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీంలు అల్లాహు అక్బర్, యారసూలల్లాహ్, నో హైదరి...యా అలి.. యా అలీ అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అంతకుముందు మౌలానా లు, అహేలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహెబూబ్ దౌలా, అబ్దుల్ రెహమాన్, ఆర్ఎంఎన్ షఫీవుల్లాలు మాట్లాడుతూ, ప్రజలను మంచి మార్గంలో నడవాలని శాంతి సందేశం ఇచ్చిన గొప్ప వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని అన్నారు. ఈ రోజున మిలాద్ ఉన్ నబి వేడుకల ద్వారా ఆయన సందేశమును ప్రతి ఒక్కరికి తెలిపేలా ఆయన సందేశమును ప్రతి ఒక్కరు అర్ధం చేసుకుంటారని ముస్లిం సోదరులతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. మౌలానాలు హీద్ రజా, అబ్దుల్ రజాక్ సాహెబ్లు మిలాదున్ నబీ వేడుకలు గురించి వివరించారు. అనంతరం మౌలానాలు ప్రత్యేక ప్రార్ధన గీతాన్ని ఆలపించి దువా చేశారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు ముతవల్లి రహమతుల్లా సేట్, ఫారూఖ్ సేట్, అహేలే సున్నతుల్ జమాత్ కమిటీ కోశాదికారి షర్ఫీర్, రఫీక్ సేట్, వే ళాపురం జాతీయ ముతవల్లి సాదిక్ వలి, సాని ముతవల్లి, ఖాజీ అల్లాబకష్, కార్యదర్శి సయ్యద్ షాబుద్దీన్, సంయుక్త కార్యదర్శి దాదా మహమ్మద్, కోశాధికారి బాబా ఫకృద్దీన్, సాబ్జాన్, సయ్యద్ నజీర్ అహమద్, నౌషాద్, పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ సభ్యులు డైమండ్ బాబా అద్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ లో అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం అద్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మార్గదర్శకులు ఉపాధ్యాయులు -ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సమాజంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులుగా నిలబడుతున్నారని వక్తలు పేర్కొన్నారు. హిందూపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పట్టణంలోని సప్తగిరి కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనాథ్ రెడ్డి ఏఓ బి. గంగిరెడ్డి సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మంజునాథ్ అదేవిధంగా ఎన్ఎస్ఎస్ పిఓలు ఎస్.పార్థసారథి, ఏ.కేశవరెడ్డి, బి.రామకృష్ణ, జి.ప్రకాష్ పాల్గొన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి , సప్తగిరి కళాశాలల పరిపాలనాధికారి బి.గంగిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు గురువు అనేవాడు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచుతారన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం , 6 సెప్టెంబర్, 2025


## కర్నూలులోనే కృష్ణ నది బోర్డు ఉండాలి

### పిసిసి అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కృష్ణా నది యాజమాన్య బోర్డు ను కర్నూలు లో ఏర్పాటు చేయాలని పిసిసి అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కృష్ణా నది జలాలు తెలంగా ణ రాష్ట్రము తర్వాత కర్నూలు జిల్లాలోకి చేరుకుం టాయి అన్నారు. తెలుగు గంగ గాలేరు నగరి హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు.వెలుగోడు. పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్. బనక చర్ల క్రాస్ రెగ్యులేటర్ కడప జిల్లా కు అత్యంత ప్రాధాన్యత ఉన్న గండి కోట ప్రాజెక్ట్ మొదలైన ప్రాజెక్ట్ లకు ఆధార మైన శ్రీశైలం ప్రాజెక్ట్ ఉన్న కర్నూలు జిల్లా లోనే కృష్ణా నది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలి అని కోరారు.కృష్ణా నది నీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత గల శ్రీశైలం ప్రాజెక్టు రాయలసీ మ లోనే ఉంది అనే విషయాన్ని గుర్తు చేసుకోవా లనీ ,ఇప్పటికే ప్రభుత్వాలు హై కోర్టు రాజధాని రెండూ అమరావతిలోనే ఏర్పాటు చేసి రాయలసీ మ కు అన్యాయం చేశాయన్నారు.

## జడ్పిటిసి లతారెడ్డిని సన్మానించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమి తులైన గడ్డం అమర్ శుక్రవారం జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డిని టిడిపి కార్యాలయంలో కలసి దుశ్శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి లతారెడ్డి కేకు కట్ చేసి మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమతులైన గడ్డం అమర్ కు అందజే శారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ నాకు ఈ పదవి దక్కడానికి కృషి చేసిన పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డికి టిడిపి నాయకుల కు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారా నికి ముందుంటా అన్నారు.

## శ్రీ చక్ర సహిత అమ్మవారికి విశేష పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయం లో శుక్రవారం పురస్క రించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకు ల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించా రు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల రామ చంద్రారెడ్డి, తూగుట్ల మధు సూదన్ రెడ్డి లు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### - జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



పగిలిన తాగునీటి పైపులైన్ కు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలం లోని మహబూబ్ నగర్, బోడిగుండుపల్లె, కుప్పగట్టుపల్లె, మల్లికవాండ్లపల్లె, పాయలోపల్లె, లక్ష్మీపురం గ్రామాల ప్రజలకు మంచినీరు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. కె. రాజుపల్లె లోని ఓఎన్ఎమ్ మంచి నీళ్ల వాటర్ స్కీం ద్వారా కరువు గ్రామాలకు నీటి సమస్య లేకుండా ఇక్కడ నుంచి పైపు లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తుంటారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బాలతిమ్మయ్య గారి పల్లె వద్ద పైపు లైన్ పగిలిపోయింది. దీంతో కొన్ని గ్రామాలకు నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వెంటనే స్పందించి పగిలిన పైపు లైను కు మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాలకు మంచి నీటిని సరఫరా చేయాలని చక్రాయపేట మండల జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి అధికారులను కోరారు.

## సమాజంలో గురువు పాత్ర గొప్పది

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

సమాజంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక శారద విద్యామందిర్ లో దివంగత కరస్పాండెంట్ రాధామాధవ్ శర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, చక్కటి విలువలను రాధామాధవ్ శర్మ బోధించారన్నారు. తమకు విద్యని నేర్పిన ఉపాధ్యాయులను ప్రతి విద్యార్థి గౌరవించాలన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ప్రస్తుత కరస్పాండెంట్ ప్రదీప్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలీం, సుమన్, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పులివెందుల మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి

### పిపిపి విధానాన్ని విరమించుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

### సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద నిరసన తెలిపిన సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు అనంతరం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడు తూ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనని అన్నారు పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా పి ఫోర్ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నానని పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతున్నాడని ఆరోపించారు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి పులివెందుల ప్రాంతంపై తనకున్న వ్యక్తిగత రాజకీయ ప్రతీకార ధోరణి బయటపెట్టారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కనీసం భవనాలను పరిశీలించకుండా మీడియా సమావేశంలో భవనాలే లేవు నిర్వహించడం ఎలా అని మాట్లాడ్డం ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రాంత ప్రజల పైన పైన ఉన్న రాజకీయ వివక్షనేనని అర్థమవుతుంది మెడికల్ కాలేజీ అందుబాటులోకి రావడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు కలిగిన మెరిట్ ఇప్పటికైనా అపోలో సంస్థకి దారాదత్తంగా మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేసే చర్యలు మానుకొని రాష్ట్ర ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేటాయించిన సీట్లను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ని అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు

## అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథుని కల్యాణం

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో స్వామివారి నూలు పూజా పవిత్రో త్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్ శర్మ నేతృత్వంలో భక్తులు చల్లా వంశీయుల సహకారం తో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాల నడుమ భక్త జనసందోహంతో వేద మంత్రోచ్చారణతో కమణీ యంగా స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షులు వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, పెద్దిరాజు, తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణ అనంతరం చల్లా వంశీయుల సౌజన్యంతో వేల మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సుధీకర్ రెడ్డి,ఆలయ ఈఓ వెంకటరమణ లు మాట్లాడుతూ గత నెల 28వ తేది నుండి ఈ నెల 5వ తేది ఈ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని తెలిపారు. ఉత్సవాల్లో ప్రతిరోజు వివిధ రకాల వాహనాలపై స్వామివారు దర్శనమిచ్చారని తెలిపారు. కల్యాణో త్సవంతో నూలుపూజ ఉత్సవాలు ఘనంగా ముగిశాయన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు,వాసవి ఆలయ ప్రధాన అర్చకులు సాయి భరద్వాజశర్మ,ఆలయ పాలక మండలి సభ్యులు కాంభోజి మల్లికార్జున, దశరథ రామిరెడ్డి, మాధవాచారి,మేడం దినేష్ కుమార్, ఆలయ సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో దివంగత పారిశ్రామికవేత్త, చవ్వా విజయ శేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని అంబకపల్లె గ్రామానికి చెందిన క్రిష్టిపాటి గంగిరెడ్డి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామి కవేత్త చవ్వా దుశ్యంత రెడ్డి తండ్రి విజయ శేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమా లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు, అంధులకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తానని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో అంధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొర్రా కేశవ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ శివ మునెమ్మ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా సమాజానికి అందించే అవకాశం ఒక్క ఉపాధ్యాయునికే అంకితం అని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ చీమను చూసి క్రమశిక్షణ, భూమిని చూసి సహనం, చెట్టును చూసి ఎదుగుదల, గురువును చూసి సద్గుణాలు విద్యార్థులు నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో గత 15 సంవత్సరాలుగా ఇంగ్లీష్ సబ్జెక్టులో 100% ఫలితాలు సాధిస్తున్న ఆంగ్ల భాషోపాధ్యాయురాలు వాణి ని పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి సన్మానించడం సంతోషదాయకమని, గురువుల పట్ల విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఇది సాధ్యమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అలాగే సన్మాన గ్రహీత వాణి మాట్లాడుతూ ఏ స్వార్థం లేకుండా తమ విద్యార్థుల ఎదుగుదలను ఆకాంక్షించే ఒకే ఒక్క వ్యక్తి గురువు అని కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమమైన విద్యను అర్జించి గొప్ప స్థాయికి ఎదిగి సమాజ హితం కోసం పాటుపడాలని విద్యార్థులకు దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారు. ఈ చెక్కులు అందించడం వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా ఉపశమనం పొందుతాయిఅన్నారు. పులివెందుల ప్రాంతానికి మరింత నిధులు రప్పించి అభివృద్ధి చేయడం మా లక్ష్యంఅని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించిన జెడ్పీ హై స్కూల్, 11వ పటాలం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ పటాలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు పోతులూరయ్య , వ్యాయామ ఉపాధ్యాయులు సిరాజుల్లా,ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన డాక్టర్ దివ్యవాణి,ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, మానవ విలువలు నాటే బాధ్యత గురువులదే" అని పేర్కొన్నారు. హెచ్.ఎం. సమీర్ బాష మాట్లాడుతూ,తమ పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం గర్వకారణం" అని అన్నారు. ఉపాధ్యాయులు సిరాజుల్లా, పోతులూరయ్యల సేవలను ఇతర ఉపాధ్యాయులు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి, రవిశంకర్, రమణయ్య, నరసింహులు, మాధవి లత, రాజమ్మ, పరమేశ్వరి, సుమతి, సుజాత, మౌలాలి, హేమంత్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలోని పలు సమస్యలపై కమిషనర్ కు వినతి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు తిష్ట వేశాయని, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియో జకవర్గ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో పలు సమస్యలు తిష్ట వేశాయని ఒక పక్క డ్రైనేజీ, వీధిలైట్ల కొరత ఎక్కువగా ఉందన్నారు. వీధులలో కుక్కలు ,ఆవుల బెడద ఎక్కువగా ఉందని ఆవులను గోశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పట్టణములో నీటి సమస్య ఎక్కువగా ఉందని కొన్ని వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ మున్సిపాలిటీకి సంబంధించి 26 కోట్ల రూపాయల కు పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఎస్టిమేషన్ పంపించడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే పనులన్నీ పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పులివెందుల మండల ఉపాధ్యక్షు లు భోనాలా ఖాదర్ ,నాగరాజు, వినయ్, ఆదిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఘన సత్కారం

### - విద్యారంగంలో సేవలపై చక్రపాణిరెడ్డి కీ ప్రశంస

ప్రజాభూమి, వేంపల్లె



కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి చేతుల మీదుగా స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి కీ ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయు దినోత్సవాన్ని పురస్కరిం చుకుని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ(ఇంటాక్), లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి కీ సత్కరించి, ప్రశంసించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద విద్యా బుద్దులు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడమే గురువులకీ నిజమైన సంతోషమన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, ఇంటాక్ కన్వీనర్ కె.చిన్నప్ప రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.పద్మజ తదితరులు ప్రశంగించారు. అలాగే కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువు చెప్పిన మార్గంలో నడిచి, ఉత్తమ విద్యార్థులుగా, తమ తల్లిదండ్రుల ఆశయాలకు అణుగుణంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## జిల్లా టిడిపి కార్యదర్శి జయరామి రెడ్డి ని పరామర్శించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి ని టిడిపి నాయకులు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వేంపల్లె టిడిపి నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి లు కలిసి స్థానిక పట్టణంలోని ఆయన స్వగృహానికి వెళ్లి జయరామి రెడ్డి ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. తొందరగా కోలుకొని టిడిపి కార్యక్రమాలలో పాల్గొని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రఘునాథరెడ్డి తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి టిడిపి నాయకులు సమిష్టిగా కలిసి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. జయరామి రెడ్డి ని పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు వీరభద్ర, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, వేమ కుమార్, వార్డు మెంబర్ కంతూరి వెంకటేష్, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, మునికుమార్, అశోక్, గంగాధర్, నాగార్జున, సురేష్, గణేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 8

శనివారం , 6 సెప్టెంబర్, 2025


## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ (బీసీ) చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు గారు స్వామి వారి చిత్రపటం అందశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోలంక పిఎసిస్ చైర్మన్ గా బొండా వెంకట నరసింహ నాయుడు.



## నేడు ప్రమాణస్వీకారం

ప్రజాభూమి,కాజులూరు.

కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్గా కాజులూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండా వెంకన్న తనయుడు కూటమి పొత్తులో బాగంగా జనసేన తరపున బొండా వెంకట నరసింహ నాయుడు నియమితులయ్యారు. దీంతో విషయాన్ని శుక్రవారం నూతనంగా నియమితులైన వెంకట నరసింహ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కోలంక సొసైటీ నందు నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం జరగనున్నదని, ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులు గారాష్ట్ర కార్మిక సంక్షేమం, ఫ్యాక్టరీలు,బాయిలర్స్, ఆరోగ్య భీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులుగంటి హరీష్ మాధుర్, శాసన మండల సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి చైర్మన్, తుమ్మల రామస్వామి, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు,రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పోల్సెట్ చంద్రశేఖర్, గోదావరి ఈస్టన్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, మంత్రి సుభాష్ తండ్రిసత్యం , తదితరులు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్నట్లు వెంకట నరసింహ నాయుడు తెలిపారు.కాగా పర్సనల్గా గుబ్బల కృష్ణమూర్తి ,మేడిశెట్టి వెంకటేశ్వర్లు నియమితులైన ట్లు పేర్కొన్నారు.

## సావిత్రీబాయి పూలే కు భారతరత్న ఇవ్వాలి: యాట్ల



ప్రజాభూమి, రామచంద్రపురం.

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని రామచంద్రపురం నియోజకవర్గ ఎంబీసీ సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గురుపూజోదయం సందర్భంగా భార్య సావిత్రీబాయి పూలే కు రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు, ఆయన భార్య. మత్స్యకార మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు, న్యాయవాది. యాట్ల రోజారాణి కలిసి ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న మహాత్మా పూలే దంపతులు విగ్రహాలు కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం యాట్ల మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో దేశం లోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి నడిపారు. ఇటువంటి మహనీయుల దంపతులు విగ్రహాలు పెట్టడం మా అదృష్టం గా భావిస్తున్నామని తెలిపారు.కావున ఆమె చేసిన త్యాగానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఆమె జయంతి ని అధికారికంగా నిర్వహించాలని, ఆమెకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు, అనంతరం భారతరత్న ఇవ్వాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.

## పూర్వపు విద్యార్థులఆధ్వర్యంలో మాస్టర్ కుడిపూడి వెంకటరమణమూర్తి విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




ఆలమూరు - ఆలమూరు మండలం, పెనికేరు జై శంకర ప్రైవేట్ స్కూల్ ఫౌండర్ మాస్టర్ కుడిపూడి వెంకటరమణమూర్తి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదర చిన్నబాబు అధ్యక్షత వహించగా, రావులపాలెం సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై నరేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాస్టర్ కుడిపూడి వెంకటరమణమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్, ఈదర చిన్నబాబు లకు పూర్వపు విద్యార్థుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. పూర్వపు విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం ఇప్పటి విద్యార్థులకు గురు శిష్యుల వాత్సల్యానికి నిదర్శనంగా ఉంటుందన్నారు. ముందుగా అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జై శంకర ప్రైవేట్ పాఠశాల పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం సమకూర్చిన లక్ష రూపాయల చెక్కును ఈదర చిన్నబాబు చేతుల మీదుగా మాస్టర్ వెంకటరమణమూర్తి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే పాఠశాలకు డ్రింకింగ్ వాటర్ కూలర్ చిన్నబాబు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా చిన్నబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# నా గురువు ఆశీర్వాదం వల్లే నేను ఎమ్మెల్యే అయ్యాను - బండారు

**సమాజ ఉన్నతిలో గురువుల పాత్రే ప్రధానమైనది. గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.





కొత్తపేట - సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట క్రాంతి భారతి విద్యాసంస్థలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారత దేశ రెండవ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త, మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. రాజమహేంద్రవరంలో ఉపాధ్యాయునిగా ఒక ఏడాది పాటు ఆయన పని చేయడం మన గోదావరి తీర ప్రాంత వాసులందరికీ గర్వకారణమన్నారు. ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషి చేశారని, వందకు పైగా పురస్కారాలు పొందారని కొనియాడారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ బాటలో నేటి ఉపాధ్యాయులు పయనించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సమాజంలో గురువుల పాత్ర ప్రధానమైనదని, సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్న ఉపాధ్యాయ వృత్తికి దక్కే గౌరవం అన్నిటికన్నా గొప్పదన్నారు. ఉపాధ్యాయుడు మాత్రమే తన శిష్యులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకుంటారని తెలిపారు. మరే వృత్తిలోనూ ఇది సాధ్యం కాదన్నారు. తన విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసే గొప్పతనం ఉపాధ్యాయులకు ఉంటుందన్నారు. తన గురువైన సుందరం మాస్టారు ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని గుర్తు చేసుకున్నారు. తనకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులందరూ తనకు ఆరాధ్యులని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రాజకీయాలంటే తెలియని వయసులోనే తనను నీవు ఎమ్మెల్యే అవ్వాలి అంటూ సుందరం మాస్టారు దీవించారని, ఆయన దీవెనలతో కొత్తపేట ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే కావడం జరిగిందన్నారు. గురువు ఆశీర్వాదం ఎంత గొప్పదో ఈ సంఘటన ద్వారా తెలుస్తుందన్నారు. కొత్తపేట పరిసర ప్రాంతాల్లో క్రాంతి భారతి విద్యా సంస్థల సేవలు ప్రశంసించదగ్గవన్నారు. అనంతరం ఎమ్ఈవో హరిశ్చంద్ర ప్రసాద్ తో పాటుగా పలువురు ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్, విల్లా మారుతీ, బయ్యే రాంబాబు, వాసంశెట్టి సత్యనారాయణ, యెలిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై వైసిపి అసత్యాలు ప్రచారం

**- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - యూరియా కృత్రిమ కొరత అంటూ రెండురోజులు గా వైస్సార్సీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను అంబేద్కర్ కోనసీమ జిల్లా, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనేది పూర్తిగా వైసీపీ అబద్ధపు ప్రచారమని, ప్రభుత్వం పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నా రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ ఆందోళనలు చేపడుతోందని, గత వైసీపీ ప్రభుత్వంలో కన్నా ఎక్కువ యూరియాను కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ చేస్తోందని, ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదును కూడా ప్రభుత్వం జమ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా ప్రభుత్వం తగినన్ని నిల్వలు సిద్ధం చేసిందని, ఎటువంటి అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా చర్యలు చేట్టిందన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలో యూరియా సమృద్ధిగా లభ్యమవుతోందని, తప్పుడు కథనాలు, మాటలుతో వైసీపీ నేతలు రైతులను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం ఎక్కువని, ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష, రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభించడం చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు బ్లాక్ మార్కెట్ అంటూ గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందని, రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేక పోవడం వలనే, రాష్ట్రంలో ఎక్కడ నిరసనలు లేవని గ్రహించాలన్నారు. వైసీపీ నాయకులు వాస్తవాన్ని గ్రహించి రైతులను తప్పుదోవ పట్టించే చర్యలు మానుకోవాలని హితావు పలికారు.

## తల్లి తరువాత దైవం గురువే :డా. చప్పిడి

ప్రజాభూమి,కాజులూరు.



తల్లిదండ్రులు తరువాత మానకు విద్యు నేర్పిన గురువే దైవమని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఈ మేరకు శనివారంఅలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మద్దా వికాష్ అధ్యక్షతన స్థానిక గాంధీ నగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద గల అశ్విని హాస్పిటల్ నందు గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ విల్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు .కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతిగా మన దేశానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గొప్ప గొప్ప వ్యక్తులను తయారు చేసిన గురువులు అందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెదపూడి ఎం.ఇ.ఓ కాచిబట్ల సత్యనారాయణ, పెదపూడి హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయులు గుండు విశ్వనాథం, సి.బి.ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ రేఖ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సభ్యులంతా సేవా భావంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఈరోజు ఇక్కడ తమకు ఇంతటి ఘనమైన సత్కారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారి టీమ్ ఇంకా ఎన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ క్లబ్ ను ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. డి సి ఎస్ అలై పెంకే శివకుమార్, రీజియన్ సెక్రటరీ అలై శ్రీదేవి,డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, క్లబ్ ఉపాధ్యక్షులు అలై కుమార్, కోశాధికారి అలై కొత్త శ్రీరాములు, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై వీరభద్రం, నాగమణి, భవాని, సరళ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్షపూరిత రాజకీయాలు

**-మీ ప్రభుత్వంలో చేసే తప్పులకు తగిన మూల్యం చెల్లించక తప్పదు**

**-సెంట్రల్ జైలు దగ్గర మీడియాతో మాజీ భరత్**

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,



చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ శుక్రవారం విమర్శించారు. సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలవడానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, కర్ణాటకకు చెందిన శాసనసభ్యులు ఎన్.ఆర్ విశ్వనాథన్, సి. విష్ణు రెడ్డి లతో కల్సి సెంట్రల్ జైలు బయట భరత్ మీడియాతో మాట్లాడారు. విపక్షంలో ఉన్నపుడు ప్రస్తుత లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ రాష్ట్రంలో తిరిగారని, అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఏవిధంగా నడుపుతున్నారో అందరూ చూస్తున్నారని అన్నారు. మిథున్ రెడ్డిని అరెస్టు చేసి సుమారు 45రోజులు, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను అరెస్టు చేసి వందరోజులు, చెవిరెడ్డి భాస్కర రెడ్డిని అరెస్టు చేసి 80 రోజులు అయిందని భరత్ ప్రస్తావించారు. అసలు ఈ కేసులో ఎప్పుడు ట్రయిల్ చేసారని ఆయన ప్రశ్నించారు. మనీ ట్రయిల్ ఎలా జరిగింది, ఎక్కడ జరిగింది అనేది ఏది తేల్చకుండా కేవలం జైలులో పెట్టాలనే ఉద్దేశ్యంతోనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని భరత్ విమర్శించారు. చంద్రబాబు కంటే ఎక్కువ రోజులు మిదున్ రెడ్డిని జైలులో పెడితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద కక్ష తీర్చుకున్నట్లు అవుతుందన్న భావన కన్పిస్తోందని ఆయన వాపోయారు. రేపొద్దున మా ప్రభుత్వం వచ్చాక, దీనిపై పూర్తిస్థాయి విచారణ ఉంటుందని, చేసిన వ్యవహారాలకు శిక్షార్హులు అవుతారని భరత్ అన్నారు. రైతులకు యూరియా అందించే విధానంపై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, నాన్ బెయిల్ బుల్ సెక్షన్లతో అరెస్టు చేయడం దారుణమని భరత్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం ఉండదని గుర్తుపెట్టుకోవాలన్నారు. తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని ఆయన స్పష్టంచేసారు.

## విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి మనది

**ఉపాధ్యాయులకు మంత్రి సుభాష్ శుభాకాంక్షలు**

ప్రజాభూమి,రామచంద్రపురం.



మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి అవుతాయన్న గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు. విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి భారతదేశంలో ఉందని ఆయన శ్లాఘించారు. పిల్లల బంగారు భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుంది. అటువంటి వారిని దైవ స్వరూపులుగా భావిస్తుంటాం. ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్న గురువులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. అందుకే వారికి మనం సర్వదా కృతజ్ఞతతో ఉండాలి. ఉపాధ్యాయులను గౌరవించు కోవడమంటే మన సంస్కృతిని మనం గౌరవించుకోవడమే. అందుకే గురుపూజా దినోత్సవం ఎంతో పవిత్రమైనది. ఈ సందర్భంగా గురువులందరికీ మంత్రి వాసం శెట్టి సుభాష్ శుభాభినందనలు తెలియ జేశారు.

## ఉపాధ్యాయులకు సత్కారం



ప్రజాభూమి,కాజులూరు

రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గీతా మందిరంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకీటి శ్రీ కృష్ణ, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.రామచంద్రపురం మండల బిజెపి అధ్యక్షుడు ఆకీటి శ్రీ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాని పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఉపాధ్యాయ వృత్తిలో పదవీవిరమణ చేసి ప్రస్తుతం డా:బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉన్న వాడ్రేవు వెంకటరావు గారు,అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ చేసి ఆర్.ఎస్.ఎస్ రామచంద్రపురం ఖండ సహ కార్యవాహగా ఉన్న బి.వి.బి.ఎల్ నారాయణ మాస్టర్లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గరగ బాబూరావు,ఆళ్ళ వివేకానందం,బుజ్జి, తీపర్తి సతీష్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలింగి రవిచంద్ర ను సన్మానించిన అంగన్వాడీలు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట దివిజిన్ విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆత్రేయపురం - ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన పాలింగిరవిచంద్రను గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ లు రవిచంద్ర ను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యాల బేబీ, బద్దా మణి, విప్పర్తి లక్ష్మి, పొడుగుమాటి కిషోర్ పాల్గొన్నారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.